ఇంటి నివేషణ స్థలాలు ఇండ్లు ఇచ్చేంత వరకు భూ పోరాటాలు ఆపము 3
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ డిమాండ్

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

ఎమ్మెల్యే పదవి అనేది కిరీటం కాదు..అది ఒక బాధ్యత.... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 6

సూర్యాపేట | మంగళవారం | 06-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 163 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు



హైదరాబాద్,ఆగస్ట్5(( నిజం చెపుతాం న్యూస్ )

ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీవిస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే

➤ మిగతా 2వ పేజిలో..

# రూ.3183 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లింపు

- రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఎగనామం
- జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టిన సిఎం చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్5( నిజం చెపుతాం న్యూస్ )

కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం రూ.3183 కోట్లు దారి మళ్లించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603 కోట్లు ఇవ్వలేదని, దీనిపై కేంద్రం రూ. 28 కోట్లు ఫైన్ వేసిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లు డైవర్ట్ చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ. 8 వేలకోట్లు రాకుండా చేసిందని విమర్శించారు. కార్పొరేషన్లు రూ.5వేలు కోట్లు, ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ. 3వేల500 కోట్లు రాకుండా మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం, డబ్బులు డైవర్ట్ చేయడం, ÷-లక్రైమ్ చేయకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోయారని సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ విషయంలో కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. సత్యసాయిబాబా దగ్గర డబ్బులు లేవు అయితే అనంతకు తాగునీరు అందించాలనే తపన ఉందని చెప్పారు. అందుకే రూ.200 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ వాటర్ ప్రాజెక్టులను తన డివోటీస్ అయిన ఎల్ అండ్ టీని పెట్టి మెయింటెయిన్ చేయమని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ తాగునీరు ఇచ్చేందుకు చేయాల్సిన మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వకుండా మూసేశారన్నారు. సత్యసాయి ఓ మంచి ఉద్దేశంతో అప్పగించిన ప్రాజెక్టును ఆయన చనిపోతే మెయింటెనెన్స్ చేయకుండా జీతాలు ఇవ్వకుంగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం
- న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ
- ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



న్యూఢిల్లీ,ఆగస్ట్5(( నిజం చెపుతాం న్యూస్ )

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయింది. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరపున కేసు వేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని...పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

# డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

- ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
- కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్5 ( నిజం చెపుతాం న్యూస్ )

దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది‘ అంటూ జస్టిస్ సూర్యకాంత్,

➤ మిగతా 2వ పేజిలో..

# వయనాడ్ సహాయక చర్చల్లో నటుడు పజ్రీశ్

➤ మిగతా 2వ పేజిలో..

# సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్5(నిజం చెపుతాం న్యూస్ )

:జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, ఆయన ప్రసంగించారు.

# సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ్

- ప్రధానిని రాజీనామాచేయాలన్న ఆర్మీ చీఫ్
- తప్పించుకుని ప్రవాసంలోకి వెళ్లిన ప్రధాని హసీనా



ఢాకా,ఆగస్ట్5( నిజం చెపుతాం న్యూస్ )

బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

# ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

**సిబిఐ అరెస్ట్‌ను సమర్థించిన కోర్టు**

న్యూఢిల్లీ,ఆగస్ట్5(( నిజం చెపుతాం న్యూస్ )

మద్య విధానం కుంభకోణంలో దిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సీబీఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్ట్‌ను సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టి వేసింది.

# తెలంగాణ కోసం పరితపించిన జయశంకర్

- స్వయం పాలనతోనే శాసించుకోగలం అన్న నమ్మిక
- నిరంతరం తెలంగాణ కోసం ఉద్యమించిన దీప్తి
- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నేడు



వరంగల్,ఆగస్ట్5 ( నిజం చెపుతాం న్యూస్ )

నిజాం కాలంనాటికే తెలంగాణ ప్రాంతంలో గొలుసు చెరువులు చాలా ఉండేవి. ఉద్దేశ పూర్వకంగానే వాటిని నాశనం చేశారు. తెలంగాణ వస్తే మొదటగా ఈ చెరువులను పునరుద్ధరించాలి. అన్నీ సాధ్యం కాకపోవచ్చు.. అయినా వీటిని బాగుచేస్తే.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సస్యశ్యామలం అవుతుంది. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలలు ఇవి. తెలంగాణ ఏర్పాటు వల్ల స్వయం సమృద్ధి సాధిస్తామని బలంగా నమ్మి, జీవితాంతం తెలంగాణ ఏర్పాటు కోసం అహరహరం శ్రమించారు. ఇప్పుడు జలవనరుల విషయంలో కృషి జరగాలని ఆనాటి జయశంకర్ సార్ కలలు గుర్తు చేస్తున్నాయి. ఇక నిజాం కాలంలో విద్య, వైద్యం రెండూ ఉచితమే.. అయితే వీటన్నింటిని వారు నాశనం చేశారు. అభివృద్ధి అంటారు కానీ వాళ్లు ఇక్కడ ఒక్క ఆసుపత్రినిగానీ, కాలేజీనిగానీ కట్టారా అని జయశంకర్ సార్ తరచూ ప్రశ్నించేవారు. తెలంగాణ వస్తే ముఖ్యంగా వనరుల కొరత ఉండదు. ఇప్పుడు వాటిని ఇష్టానుసారంగా, అక్రమంగా తరలించుకుపోతున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మన పైసలు

➤ మిగతా 2వ పేజిలో..

# కాళేశ్వరంపై కనీస అవగాహన లేని గంగుల

- మండిపడ్డ ఎమ్మెల్యే విజయరమణారావు

కరీంనగర్,ఆగస్ట్5((నిజం చెపుతాం న్యూస్ )

మాజీ మంత్రి గంగుల కమలాకర్ పై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విరుచుకుపడ్డారు. గంగుల కమలాకర్ మంత్రిగా పని చేసి.. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. నీళ్ల మీద ఆయనకు అవగాహన ఉందో

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ కోసం పరితపించిన జయశంకర్

➢ మొదటి పేజీ తరువాయి

మనం వాడుకుంటాం. అన్నిటికన్నా ముఖ్యమైనది ఏంటంటే? ఈ ప్రాంతంలో ప్రజాస్వామిక సంస్కృతిని ఉమ్మడి ప్రభుత్వాలు ధ్వంసం చేశాయి. ఉద్యమాలను అణచివేసే పేరుతో బీభత్సం సృష్టించారు. అడుగడుగున పోలీస్ రాజ్యమే ఉంది. అందుకే ప్రజాస్వామిక సంస్కృతి తిరిగి స్థాపించబడాలి. అది జరిగితేనే మిగతా కార్యక్రమాలు జరుగుతాయి. తెలంగాణలో ఇవన్నీ సాధ్యమే.. ఎందుకంటే తెలంగాణ ప్రజల్లో ఆ చైతన్యం ఉంది కనుక అని మనసారా నమ్మిన వ్యక్తి దివంగత తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934వ సంవత్సరంలో జన్మించారు. జూన్ 21, 2011లో తెలంగాణ ఏర్పడకుండానే మరణించారు. హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామశివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. జయశంకర్ తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోవడమే గాకుండా..తెలంగాణ కోసం నిరంతరం తపించిన ఓ ఉద్యమదీప్తిగా నిలిచారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశాడు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే యూనివర్శిటీకి ఉపకులపతిగా పనిచేశాడు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిది. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

➢ మొదటి పేజీ తరువాయి

నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ÷ఎప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పైన అర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. ÷ూజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

## సిబిఐ అరెస్ట్‌ను సమర్థించిన కోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(( నిజం చెపుతాం న్యూస్ )

మద్య విధానం కుంభకోణంలో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సీబీఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్ట్‌ను సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టి వేసింది. అయితే, బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరట లభించినప్పటికీ.. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సీబీఐ.. తిహాడ్ జైల్లో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరై నప్పటికీ.. సీబీఐ కేసు కారణంగా ఆయన ప్రస్తుతం కేజ్రీవాల్ జైల్లో ఉన్నారు.

# వయనాడ్ సహాయక చర్చల్లో నటుడు పజ్రీశ్

## ఇదే క్రమంలో ఆచూకీ లేకుండా పోయిన నటుడు

వయనాడ్,ఆగస్ట్5(( నిజం చెపుతాం న్యూస్ )

ప్రకృతి సృష్టించిన విలయానికి కేరళలోని వయనాడ్ అతలాకుతలమైంది. ఈ కఠిన సమయంలో కొందరు యువత ప్రాణాలకు తెగించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వారిలో పజ్రీశ్ కూడా ఒకరు. కొండచరియలు విరిగిపడటంతో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రమాదాన్ని లెక్కచేయలేదు. ఎంతో మందిని కాపాడిన అతడి జాడ ఇప్పుడు తెలియకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి విపత్తు గురించి తెలియగానే వయనాడ్‌లోని చూరాల్‌మలకు చెందిన పజ్రీశ్ రంగంలోకి దిగారు. తోటివారికి అవసరం అంటే ఏమాత్రం ఆలోచించకుండా సహాయం చేయడంలో ముందుంటారన్న పేరుంది. ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియగానే, రక్షించేందుకు ప్రమాదకర కొండ ప్రాంత మార్గంలో జీప్‌లో వెళ్లారు. అలా రెండుసార్లు పలువురిని కాపాడారు. ఆ తర్వాత కుటుంబంతో కలిసి సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అంతలోనే సహాయం కోసం మరో ఫోన్ కాల్ వచ్చింది. దాంతో మళ్లీ అదే ప్రాంతానికి జీప్‌లో వెళ్లి తిరిగి రాలేదు. చూరాల్‌మల ప్రాంతంలో ధ్వంసమైన జీప్ కనిపించింది. కానీ అతడి జాడ మాత్రం తెలియరాలేదని స్థానికులు వెల్లడించారు. పజ్రీశ్ అంటే అందరికీ ఇష్టం. మా ఇళ్లలో ఎలాంటి కార్యక్రమమైనా ముందుండి తనవంతు సహకారం అందిస్తాడు. నా కుమార్తె పెళ్లికి అతడు చేసిన సహాయం మరువలేనిది‘ అని మరొకరు తెలిపారు. ఆ కొండ ప్రాంతానికి వెళ్లొద్దని చెప్పినా వినలేదని పజ్రీశ్ స్నేహితులు వెల్లడించారు. ముండక్కై ప్రాంతంలో చాలా మంది చిక్కుకుపోయారని, వారిని రక్షించాలంటూ వెళ్లాడని తెలిపారు. ‘అతడు మా సూపర్ హీరో. ఇప్పుడతడు మా ముందు లేడు‘ అంటూ వాపోయారు. కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాల్లో వందలాది ఇళ్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఆదివారం సాయంత్రం వరకు 222 మృతదేహాలను వెలికితీశారు. ఆచూకీ గల్లంతైనవారి సంఖ్య 180 వరకూ ఉంటుందని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

➢ మొదటి పేజీ తరువాయి

కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# రూ.3183 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లింపు

➢ మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వం టేకప్ చేసి ముందుకు తీసుకెవెళ్తుందన్నారు. దోమల నివారణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయితీరాజ్, హెల్త్‌లు కోఆర్డినేషన్ చేసుకోవాలని సూచించారు. వేస్ట్ టూ ఎనర్జీ పవర్ ప్రాంట్ పెట్టి ప్రైవుటు వారిని గుంటూరు, విశాఖలలో అట్రాక్ట్ చేశామని చెప్పారు. రూరల్ ఏరియాలో లిక్విడ్ వేస్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూడాలని సూచించారు. వేస్టును కలెక్ట్ చేసి ఇచ్చే బాధ్యత కలెక్టర్‌లదని, అలా ఇస్తే వారు గార్బేజిని పవర్ కింద మార్చుకుంటామన్నారని తెలిపారు. ఏ మున్సిపాలిటీ ల్లో చెత్త కనపడకూడదని , రోడ్లు అన్ని పీపీపీ పద్ధతిలో నిర్వహణకు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా గుంతలు ఉంటే వారే పూడుస్తారని అన్నారు. అర్బన్ ఏరియాల్లో వయాబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సి ఉంటే ఇస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పైప్ లైన్స్ వేసిన విధానం అన్ ఈవెన్ గా వేశారన్నారు. జలజీవన్ మిషన్‌లో నిధులు కేంద్రం ఇస్తోందని... దీనిలో మన రాష్ట్రం చివరిలో ఉన్నాం వెంటనే దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. దీనిపై టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని పనిచేయాలని సూచించారు. అన్న క్యాంటిన్‌లను సమర్ధంగా నిర్వహించాలని.. దీనికి టీటీడీ మాదిరి డొనేషన్లు వస్తున్నాయని.. వీటికోసం కలెక్టర్లు మరింత ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# కాళేశ్వరంపై కనీస అవగాహన లేని గంగుల

➢ మొదటి పేజీ తరువాయి

లేదో తెలియకుండా ఉందన్నారు. గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసింది ఏమి లేదన్నారు. ఔ÷ూం నిపుణులు అన్నారం,మెడిగడ్డ, సుందిళ్ళ లో నీళ్లు స్టోరేజ్ చేసే పరిస్థితి లేదని చెప్పారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పగిలింది.. బుంగలు పడ్డది బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అని తెలిపారు. ఎన్నికల సమయంలో తొలి నీళ్లు పెద్దపల్లిని ముద్దాడుతాయని ఎన్నికల ప్రచారంలో ప్రగల్భాలు పలికారన్నారు. కాళేశ్వరం నీళ్లు పెద్దపల్లిని కాకుండా మామ అల్లుళ్ళను ముద్దాడాయన్నారు. బీఆర్ఎస్ పాలకులు పదేళ్లలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల రైతుల పొట్టగొట్టింద్రని చెప్పారు. కేసీఆర్ హాయంలో ఎక్కడ కొత్త ఆయకట్టు రాలేదన్నారు. కాంగ్రెస్ తన హయాంలో ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల్లో ఎక్కడైనా పగుళ్లు వచ్చాయా..? అని ప్రశ్నించారు. ఆగస్టు 15 లోపు ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు కూడా నింపుతామన్నారు. బీఆర్ఎస్ నాయకుల పుట్టుకే అబద్దాల పుట్టక అన్నారు. కేటీఆర్,హరీష్ రావు బావ బామ్మర్దులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ లాగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత ఇంజనీర్లు కాదని తెలిపారు. రైతు ఋణమాఫీ అనేది తెలంగాణలో ఒక చరిత్ర అన్నారు. దేశంలో ఏ సీఎం కూడా రెండు లక్షల రుణమాఫీ చేయలేదన్నారు.

# డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

➢ మొదటి పేజీ తరువాయి

జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును దిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

# సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ్

➢ మొదటి పేజీ తరువాయి

విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ

అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు.

## పట్టణాన్ని స్వచ్ఛదనంగా - పచ్చదనంగా మార్చాల్సిన బాధ్యత మన అందరిదీ-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా పచ్చధనంతో తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి గారు నిర్వహిస్తున్న ఈ ఐదు రోజుల కార్యక్రమం మంచి అవకాశం కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు.. స్వచ్ఛధనం – పచ్ఛధనంలో మిర్యాలగూడ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రం లో మొదటి స్థానంలో ఉండేలా ప్రతిఒక్కరం కృషి చేయాలని అన్నారు.. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గారు, కమిషనర్ గారు, కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ విగ్రహావిష్కరణ -బీసీ జేఏసీ నాగార్జున చారి, మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణ కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కాలేజి ఎదురుగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహావిష్కరణ : మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకులు అన్న భీమోజి నాగార్జున చారి, మారం శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారిని కలిసి మంగళవారం రోజు ఉదయం 8 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహావిష్కరణకు ఆహ్వానిస్తూ, తదుపరి ముఖ్యమైన నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ గారు, మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావు గారు, జూలకంటి రంగారెడ్డి గారు, విజయసింహారెడ్డి గారు, రేపాల శ్రీనివాస్ గారు, అమరేందర్ రెడ్డి గారు, తెలంగాణ జేఏసీ కన్వీనర్ ధర్మపాల్ రెడ్డి గారు, మరియు టిడిపి బంటు వెంకటేశ్వర్లు గారు, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ గారు, మట్టి మనుషులు పాండురంగారావు గారు, బిజెపి బంటు సైదులు గారు, సామాజిక వేత్త డాక్టర్ రాజు గారు, చిలుమరి కృష్ణయ్య గారు, పత్రికా, మీడియా వారు సిటీ కేబుల్ శ్రీనివాస్ గారు, విలేకరులు అమిద్ గారు, అస్లాం గారు, తాళ్లపల్లి రవి గారు, మాడుగుల శ్రీనివాస్ గారు, మరియు మిర్యాలగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మేధావులు, గాయకులు, కళాకారులు, తెలంగాణ ఉద్యమ నాయకులు జయశంకర్ సార్ అభిమానులు అన్ని సామాజిక ప్రజలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను ఆహ్వానించడం జరిగినది. విగ్రహావిష్కరణకు భారీ ఎత్తున తరలిరావాలని బీసీ జేఏసీ ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా దాసరాజు జయరాజు, ఆర్ఎంపి గోవర్ధన్, కోళ్ల సైదులు, మండల అధ్యక్షులు ఈశ్వర చారి, సైదాచారి, అధ్యక్షు, కార్యదర్శి రామాచారి, మల్లికార్జున్, సభ్యులు లక్ష్మణచారి, వెంకటాచారి నాగేందర్, లక్ష్మణ్, అశోక్ చారి, ఫామోజీ రామాచారి, పాల్గొన్నారు..

## ఇంటి నివేషణ స్థలాలు ఇండ్లు ఇచ్చేంత వరకు భూ పోరాటాలు ఆపము

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 05(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ముందు ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని పికెటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .వందలాదిమంది లబ్ధిదారులతో పికెటింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది .అధికారులు స్పందించకపోవడంతో కలెక్టర్ బంగ్లా గేటు ముందు ఎండలో కూర్చుని ఆందోళన చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ ప్రత్యేకంగా ఏవో జగన్ గారిని ఆందోళన వద్దకు పంపించి వినతిపత్రాన్ని స్వీకరించడం జరిగింది.అన్ని విషయాలు విన్న తర్వాత కలెక్టర్ గారికి చెప్పి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అర్హుల జాబితా 2000 మండల పరిధిలోగల హనుమాపురం సర్వేనెంబర్ 28లో 76 ఎకరాలు బొమ్మాయిపల్లి బస్వాపురంలో ఇంటి నివేషణ స్థలాలు కేటాయించినప్పటికిని స్థలాలు చూపించలేదని వెంటనే లేఅవుట్ చేసి ఎవరి స్థలాలు వారికి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో ఇంటి నివేషణ స్థలాలు ఇండ్లు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో నిర్ణయించి హామీ ఇచ్చారని గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా భూములు పంచలేదని అన్నారు ప్రజలు అనేక విధాలుగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికిని నివేశన స్థలాలు పట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన సబిత బండి జంగమ్మ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సిపిఐ నాయకులు చింతల పెంటయ్య నాగపురి యాదగిరి అబ్బులు బద్దం వెంకటరెడ్డి వడి శ్రీను చిక్క నరసయ్య షర్ఫుద్దీన్ తో పాటు వందలాది మంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం). బి ఆర్ ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది...నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ,దశాబ్ది కాలం పోరాటాలు సాగిస్తూ, గెలుపైన ఓటమైన ప్రజలతోనే నా జీవితం, ప్రజలతోనే నా జీవనం అంటూ,గులాబీ సైనికుల అందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జననేత చాడ కిషన్ రెడ్డి అన్న గారికి జన్మదిన సందర్భంగా నేడు బి ఆర్ ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి కిషన్ రెడ్డి గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి సైదిరెడ్డి ఎర్రమద శంకర్ రెడ్డి కర్నాటి మల్లేష్, కొండాపురం అరుణ్ కొప్పు మహేష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



రాజపేట,ఆగస్టు5( నిజం చెబుతాం) రాజాపేట మండల కేంద్రానికి చెందిన నంగునూరి కృష్ణ తల్లి దశదినకర్మ లో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మాడిశెట్టి సత్యనారాయణ,ఎర్ర గోకుల జస్వంత్,పల్లె సంతోష్ గౌడ్,బిల్లకుదురు రాజు,మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ నాయకులు



రాజపేట,ఆగస్టు 5 (నిజంచెపుతాం) రాజాపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల బిజెపి కార్యకర్త పండుగ రాజు తండ్రి పండుగ రాజయ్య మరణించగా సోమవారం కుటుంబానికి నమిల గ్రామ బీజేపీ కార్యకర్తల తరపున 15,000 రూపాయలు,తెలంగాణ బిజెపి రాష్ట్రనాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ 5000 రూపాయలు బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ 25 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేసారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల ఉపాధ్యక్షుడు మాయ కోటి రాజు నెమలి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గవ్వల అనిల్,మాజీ సర్పంచ్ మేకల మమత రమేష్,బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్క శివ,మంత్రి రాజు,బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్, నీల శేఖర్,జన్నె సిద్ధులు, వరిమల రాజు, మనీ, సంపత్,సాయి పరమేష్,రామ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్,ఆగస్టు5 (నిజంచెపుతాం): చౌటుప్పల పట్టణ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి “స్వచ్ఛధనం–పచ్ఛదనం” కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. వలిగొండ రొడ్డును నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి సుమారు 10కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు.మరియు10,వ వార్డులో కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 నిధుల నుండి మంచినీరు వ్యవస్థను మెరుగు పరచడానికి ట్యాంకులు మరియు పైపుల నిర్మాణాల కోసం సుమారు 21 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు అతి సమిపం లో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించి అభివృద్ధి చేస్తామని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నా కానీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మరియు సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి రాజు,మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్,డిఈ మనోరమ,ఏఈ వెన్నల్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, నాయకులు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం



5 ఆగస్ట్ నకిరేకల్ ( నిజం చెప్తాం )నకిరేకల్ పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “స్వచ్ఛదనం – పచ్ఛదనం” కార్యక్రమాని పట్టణంలోని మెయిన్ సెంటర్ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ ని నిర్వహించి పాఠశాలలోని సరస్వతి దేవి విగ్రహాన్ని పూల మాల వేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో మన ప్రభుత్వం పట్టణంలోని అన్ని వార్డులు శుభ్రంగా మరియు పచ్చగా ఉండాలని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఈరోజు నుండి ఐదు రోజులు జరుగుతుంది ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలి ప్రతి వీధులను శుభ్రంగా ఉంచుకోవాలి పండ్లను నీడను ఇచ్చే చెట్లను పెంచాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి , %ఛాజూ% చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్, మండల రెవెన్యూ అధికారి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్ఓసి మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 5 (నిజంచెపుతాం):సంస్థాన్ నారా యణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన కేసాని కిరణ్, తండ్రి కేసానీ నర్సింహ యాదవ్,గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి తెలియజేయ గా ఆయన ఎల్ఓసి,ముందస్తు దవాఖాన ఖర్చుల నిమిత్తం75,000 డెబ్బై అయిదు వేల రూపాయలను మంజూరు చేయించారు.ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మండల మాజీ అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి,మొగుదాల నరేష్,కేసాని దిలీప్,సుర్వి ముత్యాలు,మండలోజు శ్రీ కృష్ణ చారి,దౌల నవీన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి స్నేహాలు ఎంతో దూదపడతాయి-టిఎస్ సివి అధ్యక్షుడు,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



చౌటుప్పల్ ఆగస్టు5 (నిజంచెపుతాం): తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర కో–ఆర్డినేటర్ పట్నం రమేష్ అధ్యక్షతన తుర్కయాంజల్ మున్సిపాలిటీలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికిముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి,చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక చైతన్య వేదిక ద్వారా స్నేహితుల దినోత్సవం నిర్వహించడం అనేది చాలా సంతోషకరని, మనిషి యొక్క మానసిక రుగ్మతలను,మానసిక రోగాలను తొలగించి మానసిక ఉత్సాహం, ఉల్లాసాన్ని కలిగించేదే స్నేహ బంధాలు అన్నారు.అలనాడు శ్రీకృష్ణ పరమాత్ముడు తన స్నేహితుడైన కుచేలుడు అనే పేద స్నేహితుని కాళ్ళను కడిగి నెత్తిన పోసుకొని స్నేహ బంధాన్ని చాటి చెప్పారన్నారు.ఆగస్టు 5 జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాన్నారు.ప్రతి కార్యకర్త స్నేహభావంతో ప్రజలతో స్నేహనిబంధాలను కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు రామ్ ప్రతిజ్ఞ చారి,ఈశ్వర్, చంద్రశేఖర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు ఆగస్టు 05 (నిజం చెపుతాం): మునుగోడు పట్టణంలోని చౌటుప్పల్ రోడ్డు నుండి నల్గొండ రోడ్డు వరకు 14 కోట్ల వ్యయంతో ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన. మునుగోడు నుండి నాంపల్లి రోడ్డు వరకు 10 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన. మునుగోడు పట్టణంలో మూడు కోట్ల వ్యయంతో 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్ కు శంకుస్థాపన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## వారంలో టాయిలెట్స్ కంప్లీట్ చేయాలి -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి. ఎల్. ఆర్) చొరవతో చర్యలు తీసుకున్నారు. ఈరోజు ఉదయం ఆ పాఠశాలలో ఆకస్మికంగా ఫ్రైర్ లో పాల్గొన్న ఆయన, టాయిలెట్స్ లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు తెలియజేయడంతో, వెంటనే కాంట్రాక్టర్ ని పిలిపించారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారం రోజుల్లో టాయిలెట్స్ నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన చర్యలపై విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా సుబ్బురి శ్రీనివాస్ నియామకం



యాదగిరిగుట్ట,ఆగస్టు 5(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా పూరి శ్రీనివాసును నియమించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సూచనతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందని. తన నియామకానికి సహకరించిన రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి,మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డికికృతజ్ఞతలు తెలిపారు. టీపీపీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, దుమ్బాల వెంకటరెడ్డి, సిద్ధేశ్వర్,నంద వెంకటేశం, ఉప్పునూతల రాజశేఖర్, తదితరులుపాల్గొన్నారుపాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు




తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 5 నిజం (చెపుతాం న్యూస్)

తిరుమలగిరి సాగర్ మండలం:- సోమవారం నేతాపురం -1 సెంటర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకున్నారు. ఏఎన్ఎం సరిత మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అన్నారు. తల్లిపాల వారోత్సవాలు భాగంగా బాలింతలు ,గర్భిణులకు అవగాహన కల్పించారు. బిడ్డ ప్రసవం జరిగిన అరగంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు .తల్లిపాల ద్వారా పిల్లలలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు .అదేవిధంగా పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెడుతూ ప్రతి బిడ్డకు 24 నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు. అంగన్వా టీచర్స్ బి. విజయలక్ష్మి, కే .విజయలక్ష్మి, %మీనా% ఆర్ మౌనిక ,ఆశ సలోమి పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మెమొరండం ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులు



వలిగొండ ఆగస్టు 5 (నిజం చెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించి ప్రజా పాలన దరఖాస్తులో నమోదు చేసుకున్న ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో మెమోరండము సమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని వారిని ఆదుకోవడానికి హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం స్వామి బాకారం లావణ్య జోగు అంజయ్య బత్తిని రవి మల్లం వెంకటేశం గంధమల్ల మల్లమ్మ మంటి రమేష్ గంధమల్ల బాలయ్య గంగదారి సత్తయ్య నర్సిమ కదిరిని స్వామి సురుపంగ గణేష్ మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు,గ్లౌజులు - 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం). మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోగల 25వ వార్డులో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ కార్మికులకు గ్లౌజులు, మాస్కులను అందజేయడం జరిగింది.అనంతరం గోదాల జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు కరోణ విపత్కర పరిస్థితుల్లోనూ చేసిన సేవలు మరువ లేనివని, పారిశుద్ధ కార్మికులు చేస్తున్నటు వంటి సేవలను గుర్తించి వారికి మాస్కులు,గ్లౌజులు అందజే యటం నాకు చాలా ఆనందకరంగా ఉందన్నారు.వీధుల్లో చెత్తను ఊడుస్తూ,మురికి వాడల్లో మురికి కాలువల్లో మురికినీ,చెత్తను తీస్తూ కనీసం చేతులకు గ్లౌజులు లేకుండా ముఖానికి మాస్కులు ధరించకుండా వాసనలను భరిస్తూ ఉన్నటువంటి మున్సిపల్ కార్మికులకు మాస్కులు ధరించాలని,అసలే సీజనల్ వ్యాధుల దృశ్యా పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మన వార్డు ప్రజలతోపాటు పట్టణ ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారు మరియు మన మిర్యాలగూడ పట్టణం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్న నినాదంతో పారిశుద్ధ్య కార్మికులు చేతులకు గ్లౌజులు,మస్కులు ఎల్లప్పుడూ ఉంచుకోవాలని సూచించారు.ఇక నుండి వార్డుల్లో చెత్తను సేకరించినప్పటి నుండి మురికి కాలువలో చెత్తను మురికి కుప్పలను తీసేటప్పుడు మాస్కులు బ్లౌజులు తప్పకుండా ధరించి పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు అలాగే సంవత్సరానికి సరిపడా మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వార్డు ప్రజలు మాట్లాడుతూ మా వార్డ్ ఇంచార్జ్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో, పాటు మరియు మా వార్డు ప్రజలతో మమేకమై నేను ఉన్నాను అంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మా 25 వ వార్డుని పారిశుధ్యంలో పట్టణంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని జానకిరామ్ రెడ్డి గారు చేస్తున్న కృషి ఏనలేనిది అని కొనియాడారు వారికి మా సహకారం ఎల్లవేళలా తప్పకుండా ఉంటుంది అని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమం విజయవతం చేయండి -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు యాద్గరిపల్లి గ్రామంలో ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ ఐదు రోజుల వినూత్నమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .. కావున అధికారులు, గ్రామపంచాయతీ , సిబ్బంది, ప్రజలు అందరు సమన్వయం చేసుకొని బాధ్యతగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.. అలాగే ప్రస్తుతం వస్తున్న విష జ్వరాలని పూర్తిగా కట్టడి చేయాలి అంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ ఐదు రోజుల కార్యక్రమంలో మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ప్రేరేపించాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎం ఆర్ ఓ ఎంపీడీవో , అధికారులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నల్గొండ కలెక్టరేట్ ముట్టడించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి నిర్వహించబడింది. జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు. వారు కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి 90వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

లితెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి 90వ జయంతి సందర్భంగాలి: తేదీలి: రేపు అనగా 6-8-2024 (మంగళవారం) ఉదయం 10 గంటలకు లికార్యక్రమంలి: మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీ %దీ=బా% పార్టీ కార్యాలయంలో, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు గౌరవ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారిచే ఆ మహనీయుడికి ఘన నివాళు లు అర్పించే కార్యక్రమం.కావున %దీ=బా% పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేధావులు, యువకులు, సిద్ధాంత కర్తలు సకాలములో %దీ=బా% పార్టీ కార్యాలయానికి రాగలరు.కార్యాలయములి:నల్లమోతు భాస్కర్ రావు గారి కార్యాలయము, రెడ్డికాలనీ, మిర్యాలగూడ.

## రోగులకు ఉచిత వైద్య సేవలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం).

అందించిన లయన్ డా. జాడి రాజు గారు రోగులకు ఉచిత వైద్య సేవలు

ఈరోజు, 5 ఆగస్టు 2024, లయన్స్ ఐ హాస్పిటల్, మిర్యాలగూడలో లయన్ డా. జాడి రాజు గారు 15 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. డా. జాడి రాజు గారు ప్రజల ఆరోగ్యంపై తనదైన కృషిని చూపిస్తూ, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. లికార్యక్రమం నిర్వహణా స్థలం:లిలయన్స్ ఐ హాస్పిటల్, మిర్యాలగూడ

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయనున్న నల్లమోతు



చెక్కుల వివరాలు:

| క్రమ సంఖ్య | టౌన్/ మండలం పేరు | లబ్దిదారుల సంఖ్య | పొందిన ఆర్థిక సహాయం రూపాయలు. |
|---|---|---|---|
| 1 | మిర్యాలగూడ పట్టణము | 16 | 5,18,000 |
| 2 | మిర్యాలగూడ మండలం | 9 | 2,31,500 |
| 3 | దామరచర్ల మండలం | 11 | 3,42,500 |
| 4 | అడవిదేవులపల్లి మండలం | 3 | 61,000 |
| 5 | వేములపల్లి మండలం | 3 | 94,500 |
| 6 | మాడ్గులపల్లి మండలం | 2 | 1,28,500 |
| | మొత్తం | 44 | 13,76,000 |

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

రేపు, 6-8-2024 (మంగళవారం) నాడు, ఉదయం 10:30 గంటలకు మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో, మిర్యాలగూడ నియోజకవర్గం కింద సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి) ద్వారా 44 మందికి మంజూరైన 13 లక్షల 76 వేల రూపాయల విలువైన చెక్కులను మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుంది. అందరినీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సకాలంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయానికి రానిది కోరుకుంటున్నాము.కార్యాలయం: నల్లమోతు భాస్కర్ రావు గారి కార్యాలయము, రెడ్డికాలనీ, మిర్యాలగూడ

## స్వచ్ఛ ధనం, పచ్చదనం లో పోలగాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5(నిజం చెపుతాం).

రాయినిపాలెం గ్రామపంచాయతీలో నేను నా మిర్యాలగూడ భాగంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపుమేరకులి స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ధనం పచ్చదనం లో పాల్గొన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ గారు కార్యదర్శి రమణ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఏడు కోట్ల తండా నుంచి పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా..





మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

**1. ధీరావత్ చంద్రశేఖర్:**

ధీరావత్ చంద్రశేఖర్, మిర్యాలగూడ పట్టణంలోని ఏడు కోట్ల తండాకు చెందినవాడు. ఆయన ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, తరువాత ఎంటెక్ కోర్సులో చేరాడు. తండ్రి పంతులాల్ పక్షవాతం రావడంతో, ఆయన ఏడాదిన్నర కాలం వ్యవసాయం చేసి, రోజుకు ఐదు నుంచి ఆరు గంటల పాటు చదివి పంచాయతీరాజ్ ఏ ఈ పరీక్షకు సిద్ధమయ్యాడు. తాజాగా ఆయన పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు.

**2. ధీరావత్ సైదులు నాయక్:**

ధీరావత్ సైదులు నాయక్, మిర్యాలగూడ పట్టణంలోని ఏడు కోట్ల తండాకు చెందిన దివ్యాంగుడు బిచ్చాలు, ముత్యాలు దంపతుల ఐదుగురు సంతానంలో ఒకరు. 2019లో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, ప్రైవేట్ ఉద్యోగంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. తాజాగా నిర్వహించిన పరీక్షల్లో పంచాయతీరాజ్ ఏ ఈగా ఎంపికయ్యాడు. ఈ ఇద్దరు యువ ఇంజనీర్లు తమ కష్టసాధనతో మరియు పట్టుదలతో అద్భుతమైన ప్రతిభను కనబరచారు. వారిని ఈ విజయానికి అభినందిస్తున్నా, వారి కష్టాలు మరియు సాధనకు పక్కా గుర్తింపు లభించడం ఎంతో గర్వంగా ఉంది అని ఏడు కోట్ల తండా ప్రజలు అన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 5 (నిజంచెపుతాం):శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆద్వర్యంలో కామినేని హాస్పిటల్ నార్కెట్పల్లి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆగస్టు 6 ఆరు న నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు.ఉచిత మెగా వైద్య శిబిర కరపత్రాన్ని ఎస్సై జగన్,చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కామినేని హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు.జనరల్ ఫిజీషియన్,ఎముకల వైద్యులు స్త్రీ వైద్య నిపుణులు,దంత వైద్యులు జనరల్ సర్జరీ,కంటి వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొననున్నారు.ఉచిత పరీక్షలు బీపీ,షుగర్,దంత పరీక్షలు గుండె పరీక్ష,ఊపిరితిత్తుల పరీక్ష ఉచిత మందుల పంపిణీ కలదని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## చంద్రశేఖర్ మృతి పట్ల పలువురి ...సంతాపం



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 5 నిజం చెపుతాం

నూతనకల్ మండల కేంద్రానికి చెందిన బో యిల్ల చంద్రశేఖర్49, గడిచిన 13 సంవత్సరాలు ఆత్మకూరు ఎస్ మండలానికి నమస్తే తెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శనివారం నిమ్స్ లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గడిచిన సంవత్సరాల్లో ఒక ప్రక్క అధికారులకు మరొక ప్రక్క ప్రజల మధ్య చేదోడు వాదోడుగా పనిచేసే ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత ఆయనకు దక్కిందని పలువురు కొనియాడారు. ఆయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో ఆత్మకూరు ఎస్సై సైదులు స్థానిక ఎస్సై మహేందర్ నాథ్, సూర్యాపేట బ్యూరో ఇన్చార్జ్ గుండా శ్రీనివాస్ గుప్తా, భూపతి రాములు, జలగం మల్లేష్, జానయ్య, చారి, ఓరుగంటి శ్రీనివాస్, స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరు వెంకన్న

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 5 నిజం చెపుతాం

తుంగతుర్తి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న మాట్లతు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అస్కరం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి,చారి, ఏఎన్ఎం లు భారతి శైలజ , ఉపాద్యాయులు,ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారులి

## దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను విధులనుండి తొలగించాలి

**బిఆర్ఎస్ యువ నాయకులు తడకమళ్ల రవికుమార్**



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 5 నిజం చెపుతాం

సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్య వారి కొడుకు జగదీష్ ను దొంగతనం ఆరోపణ కేసులో పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి తన కొడుకు ముందే బాధితురాలు అయిన మహిళ బట్టలు విప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్లి అన్నారు సోమవారం నాడు మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొంగతనం ఆరోపణలపై ఇటువంటి దర్యాప్తు చేయకుండానే దళిత మహిళలపై థర్డ్ డిగ్రీ ఘటనకు పాల్పడిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి పోలీస్ సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్, అఖిల వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధ్యులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంగురు మల్లేష్, బొజ్జ సాయి కిరణ్, బొంగురు మధు, తడకమళ్ల మల్లికార్జున్, తడకమళ్ల మధు, గడ్డం నితిన్, కొండా మధు, బొంకూరి ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారులి

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ ఉపేందర్ యాదవ్



రాజాపేట, ఆగస్టు 5 (నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రంలో వాహనా లను స్థానిక ఎస్ ఐ ఉపేందర్ యాదవ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ వాడాలని, వాహనా లపై ఉన్న పెండింగ్ చలాన్లు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్,హెడ్ కానిస్టేబుల్ యాదయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి**




హుజూర్నగర్ ఆగస్టు 5 (నిజం చెపుతాం)

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేపల సింగారంలో అన్నెం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కోడలు కుమారుడు మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి 70 వేల రూపాయల విలువగల సైకిలను నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డి గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం చూసిన కుమారుడు కరోనా కష్టకాలంలో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 58 రోజులపాటు నిత్యాన్నదానాన్ని పంపిణీ చేశారు. అంతేకాకుండా ఈ వేసవిలో గ్రామంలోని అన్ని బోర్లు వట్టిపోవడంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్యాంకర్, ఆటో ట్యాంకర్ కొనుగోలు చేసి వాటి ద్వారా రెండు నెలల పాటు తాగునీటినీ ఇంటింటికి పంపిణీ చేశారు. వేపల సింగారం నుండి మిట్టగూడెంలోని ప్రాథమిక పాఠశాల చదువుతున్న 10 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర నడిచిపోతున్న వారిని చూసి చలించిపోయిన మాజీ సర్పంచ్ దంపతులు పది సైకిళ్లను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. తధనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజకుమారి, నంది రెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, హరిలీల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 12న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు

హుజూర్నగర్ ఆగస్టు 5 ( నిజం చెపుతాం)

ఈనెల 12వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. సోమవారం నాడు ఆయన హుజూర్నగర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజుతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని, ఉపాధి పథకంలో పని దినాల సంఖ్య పెంచుతామని, అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ఇలా ఎన్నో వాగ్దానాలు చేశారని కానీ ఒక్కటి కూడా అమలు కాకపోవ డం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో సమగ్ర సర్వే నిర్వహించి దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వారికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసి కేరళ తమిళనాడు ప్రభుత్వాలలాగా 12 రకాల నిత్య జీవితావసర వస్తువులను పంపిణీ చేయాలని, సంవత్సరానికి ?200 రోజులు పని కని పించి రోజుకు 700 రూపాయల వేతనం అందించడం ద్వారా, వ్యవసాయ కార్మికుల జీవితాలను కొంత మేరకు మెరుగుపరచవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

## దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



కోదాడ, ఆగస్టు 05 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పరిధిలో ఉన్న గొండ్రియల గ్రామంలో ఈరోజు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ సూర్యాపేట జిల్లా వారి ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారి దేవాలయం(శివాలయం) నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కమిటీకి దేవాలయం చైర్మన్ గా శ్రీ ఏటుకూరి రమేష్ గారు, మరియు ఆలయ కమిటీ సభ్యులు మాగి కనకయ్య తండ్రి బాబు, సెనగపాటి నాగమణి భర్త వెంకటేశ్వర్లు, వెలిశాల అనుమాచారి తండ్రి పోతులూరయ్య చారి, చెన్నుపాటి పుల్లయ్య. తండ్రి వెంకయ్య, బండ్ల నాగమణి భర్త మల్లయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య, ఏటుకూరి రమేష్ తండ్రి నాగేశ్వరరావు దేవాలయం ఈవోగా ప్రమాణస్వీకారం చేయించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకురాలు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి గారు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను ఈ దేవుడికి ఎంతో రుణపడి ఉన్నాను ఈ దేవుని యొక్క రుణాన్ని ఈ విధంగా తీర్చుకునే భాగ్యత నాకు వచ్చినందుకు నేను ఈ స్వామివారి దేవాలయానికి అన్ని విధాలుగా నా సాయి శక్తుల ప్రయత్నం చేసి ఈ దేవాలయం కావలసిన వనరులను సమకూర్చి ఈ జిల్లాలోనే గొప్ప దేవాలయంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గొట్టిముక్కల బాబురావు, మరియు నెల్లూరి వెంకటప్పయ్య, మందపల్లి వెంకట నరసయ్య, నెల్లూరి వినయ్, మాజీ దేవాలయ చైర్మన్ నెల్లూరు శ్రీను, యడ్లపల్లి నరసింహారావు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబు, నెల్లూరి నరసింహారావు, ఏటుకూరి సురేషు, గొట్టుముక్కల శేషయ్య, ముత్యాలరావు, వెంకటప్పయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ లారీ అసోసియేషన్ 50వ వార్షికోత్సవం

- దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగం కీలకం.
- కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా.



కోదాడ, ఆగస్టు 05(నిజం చెపుతాం)

దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల.అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని,పాతలారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించడంతోపాటు ఏపీ, తెలంగాణకు చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బు ఆదాయం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్,డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రవాణా రంగం దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్అరవింద్ అప్పాజీ,ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్,కోదాడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఎం వి ఐ జిలాని, ఆవుల. రామారావు, కొల్లు.ప్రసాదరావు, ఎండి. రఫీ, ఎలమందల. నరసయ్య, నాగేశ్వరరావు, నరసరాజు, పెద్ది. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎండి.యాకుబ్ బాబా




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 05(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ... ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ యాకూబ్ బాబాకు రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన యాకూబ్ బాబ మాట్లాడుతూ.. జిల్లాలో తెలంగాణ లెక్చరర్స్ పోరం బలోపేతం చేస్తానని, జిల్లాలో లెక్చరర్స్ సమస్యలను రాష్ట్ర కమిటీ తెలిపి, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లాలోని లెక్చరర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమాల కృష్ణ, తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్తాల శ్రీనివాస్, శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రైవేట్ కళాశాలల మేనేజ్మెంట్ జాయింట్ సెక్రెటరీ సింగబోయిన మల్లేశం వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రవణ్ రెడ్డి కృషి ఐటిఐ ప్రిన్సిపాల్ నామోజు రమేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జయంతి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 5 (నిజం చెపుతాం)

రేపు అనగా 06-08-2024 మంగళవారం ఉదయం 8:30 నిమిషాలకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని గౌట్ జూనియర్ కళాశాల ఎదురుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలి మరియు మిర్యాలగూడ కార్పెంటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కలదు.. కావున ఇట్టి కార్యక్రమంలో విద్యావంతులు , మేధావులు , ఉద్యమ నాయకులు, కుల సంఘాలు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ప్రతీ ఒక్కరూ పాల్గొనవల్సిందిగా ఆహ్వానిస్తున్నాము కార్యక్రమం నిర్ణీత సమయంలో ప్రారంభం అవుతుంది.. కావున ప్రతీ ఒక్కరూ సమయపాలన పాటించగలరు.

# ఎమ్మెల్యే పదవి అనేది కిరీటం కాదు..అది ఒక బాధ్యత.... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చౌటుప్పల్,ఆగస్టు 5 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.మరియు చౌటుప్పల్ పట్టణంలోని వ్యక్తిగత కాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

అనంతరం చౌటుప్పల్ పట్టణం వలిగొండ క్రాస్ రోడ్డు నుండి నాగారం రోడ్డు 1.45 కిలోమీటర్ల వరకు 9.95 కోట్ల,వ్యయం తో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనచేశారు.పట్టణంలోని చిన్న కొండూరు రోడ్డులో అమృత్ పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుచుటకు 21 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణంలోని బీసీ కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..చౌటుప్పల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 18:30 లక్షల లీటర్ల త్రాగు నీరు నుండి 24 లక్షల లీటర్ల త్రాగునీరుకు పెంచుతున్నామని,

గత ప్రభుత్వం ఇంటింటికి శుద్ధి చేసిన తాగునీటిని అందించామని చెప్పినదాంట్లో కొంతవరకు సక్సెస్ అయినప్పటికీ పూర్తిగా అమలు కాలేదన్నారు.

రాబోయే కాలంలో ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా శుద్ధి చేసిన తాగునీటినందించే కార్యక్రమం చేయబోతున్నామని,హైదరాబాద్ పట్టణానికి ఏమాత్రం తీసిపోని విధంగా చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్తున్నామని,

రాబోయే రోజుల్లో దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్కు తయారైతే లక్ష మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత ఏదైతే ఆశించామో అంత మేరకు అభివృద్ధి జరగలేదాన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నిరుపేదలకు ఇళ్లులు రాలేదని,భద్రతతో కూడిన నాణ్య మైన కరెంటును అందించడానికి పోల్స్ మార్పిడితో పాటు సరిపడా పోల్స్ అందించే కార్యక్రమం చేస్తున్నామన్నారు.

నేను కొట్లాడేది ప్రజల కోసమేనని,ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి అనేది కిరీటం కాదని,అది ఒక బాధ్యత అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన తరుణంలో కూడా కాంగ్రెస్ పార్టీ పేదవాళ్లకు అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూనే అభివృద్ధిలో కూడా వెనకడుగు వేయకుండా ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, తాడూరి వెంకట్ రెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మరియు ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు సర్పంచులు,మాజీ వార్డు మెంబర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మండల మాజీ అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 5 (నిజం చెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మండలం మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,జన్మదిన వేడుకలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో వస్తువులు దగ్ధం బాధితురాలికి బీరువా అందజేత

**కాంగ్రెస్ పార్టీ నాయకులు పరసగోని నరసింహ్మా**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 5 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం,గ్రామంలో మేకల అంజమ్మ కి ఇల్లు షార్ట్ సర్కిట్ వల్ల పూర్తిగా కాలిపోయింది.అదేవిధంగా బీరువాలో ఉన్న సామాన్లు చాలావరకు నష్టం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరసగోని నర్సింహ్మ,బీరువా అందించారు.అదేవిధంగా ఆ కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు యాదగిరి,నారగోని రామకృష్ణ,కొప్పు నరేష్, మెరుగు యాదగిరి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## నూతనంగా పర్ఫెక్ట్ దయాగ్నోస్టిక్ ల్యాబ్ సెంటర్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 05(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఇస్లాంపూర ఆజాద్ రోడ్ లో నూతనంగా ప్రారంభం అయిన పర్ఫెక్ట్ దయాగ్నోస్టిక్ ల్యాబ్ సెంటర్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మట్ట కిరణ్ కుమార్ గౌడ్. గుర్రాల మల్లేష్ మాట్లాడుతూ...సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు పరీక్షలు అందించేందుకు సేవా దృక్పథంతో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు ముందు ఉంటామన్నారు. సరసమైన ధరలతోపాటు నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్నను పొందేందుకు సమగ్రంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. పర్ఫెక్ట్ దయాగ్నొస్టిక్ సెంటర్ లో రక్త పరీక్షలు,మూత్రం పరీక్షలు హార్మోన్,పరీక్షలు,ఈసీజీ,ఇతర వ్యాధులకు సంబందించిన అన్ని రకాల పరీక్షలు అతి తక్కువ ధరలకే చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే హెూమ్ విజిట్ కూడ ఉంటుందని తెలిపారు.

## స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

**ఎంపీడీవో సుజాత.**








చింతపల్లి. జూలై 5 నిజం చెపుతాం.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీడీవో సుజాత పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులు మాజీ సర్పంచులు ఎంపీటీసీ పంచాయతీ కార్యదర్శులు పలు గ్రామాల పెద్దలతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9 వరకు చింతపల్లి మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. గ్రామాలను తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, విష జ్వరాల భారి న పడకుండా గ్రామాల్లో పారిశుధ్య నిర్మలనను అరికట్టాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటి ముందు ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలిఅని పేర్కొన్నారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోపంచాయతీరాజ్ ఏ ఈ జీవన్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారినిశ్రావణ కుమారి, వెలుగు ఏపీఎం,. విజయలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్, వైద్య అధికారిని శ్రీదేవి, డాక్టర్ వంశీకృష్ణ, చింతపండు మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి మాల్ మార్కెట్ సెక్రటరీ, వెటర్నరీ డాక్టర్ డీజే పాల్గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వీరేశం



ఆగస్టు 5 నకిరేకల్ ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని ఎస్ఎల్బీసీ కాలనీలో లోని బాలికల గురుకుల పాఠశాలను సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకస్మిక తనిఖీ చేశారు అందులో ఉన్న విద్యార్థినీలతో మాట్లాడి అక్కడ ఉన్న భోజన నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం భోజనశాలను స్టోర్ రూమ్ లో పరిశీలించారు విద్యార్థినిలకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు మరో రెండు రోజుల తర్వాత హాస్టల్ కు వచ్చి పర్యవేక్షణ చేస్తానని హామీ ఇచ్చారు

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి..



ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేపల సింగారంలో అన్నెం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కోడలు కుమారుడు తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి 70 వేల రూపాయల విలువగల సైకిలను నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరెడ్డి గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం చూసిన కుమారుడు కరోనా కష్టకాలంలో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 58 రోజులపాటు నిత్యాన్నదానాన్ని పంపిణీ చేశారు. అంతేకాకుండా ఈ వేసవిలో గ్రామంలోని అన్ని బోర్లు వట్టిపోవడంతో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్యాంకర్, ఆటో ట్యాంకర్ కొనుగోలు చేసి వాటి ద్వారా రెండు నెలల పాటు తాగునీటినీ ఇంటింటికి పంపిణీ చేశారు. వేపల సింగారం నుండి మిట్టగూడెంలోని ప్రాథమిక పాఠశాల చదువుతున్న 10 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర నడిచిపోతున్న వారిని చూసి చలించిపోయిన మాజీ సర్పంచ్ దంపతులు పది సైకిళ్లను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. తధనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజకుమారి, నంది రెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, హరిలీల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎంసి ఎన్నికలు నిబంధనలు ప్రకారం నిర్వహించాలి

**బలిజిపేట మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం**



పార్వతీపురం ఆగష్టు 5, (నిజం చెపుతాం ప్రతినిధి) : స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని బలిజిపేట మండల విద్యా శాఖాధికారి 1 సామల సింహాచలం అన్నారు.సోమవారం ఆయన బలిజిపేట, పెద పెంకి 2 ఎంపీపీ పాఠశాలలను సందర్శించారు.ముందుగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల ఓటర్ల జాబితాలను పరిశీలించారు. అభ్యంతరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఓటరు జాబితాల పై అభ్యంతరాలకు ఆగస్టు ఐదో తేదీ సోమవారంతో గడువు ముగిసిందన్నారు. ఈనెల 8వ తేదీన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎస్ఎంసి ఎన్నికలకు సంబంధించినటువంటి మార్గదర్శ కాలను ఇప్పటికే అన్ని పాఠశాలల హెచ్ఎం లకు తెలియజేయడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంఈవో సూచించారు. అదేవిధంగా పాఠశాలల అభివృద్ధి కోసం జరిగే కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో తరుణ్ కు బంగారు పతకం



పార్వతీపురం ఆగష్టు 5, (నిజం చెపుతాం ప్రతినిధి) : న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4 తేదీల్లో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు అనంతపురం జిల్లా తాడిపత్రి ఓ ప్రైవేట్ సంస్థలులో నిర్వహించారని అసోసియేషన్ సిబ్బంది తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలకు చెందిన సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో భాగంగా విజయనగరం జిల్లా నుండి 38 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో విజయనగరం చెందిన గూడె వెంకటరమణ,గూడె ప్రియాంక ల కుమారుడు గూడె తరుణ్ కుమార్ అనే పదవ తరగతి చదువుతున్న క్రీడాకారుడు సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో విజయం చెంది బంగారు పతకాన్ని గెలిచి సత్తాచాటారు.టైక్వాండో' బంగారు పతక విజేత తరుణ్ కు, కోచ్ గగన్ కు పలువురు అభినందించారు. తల్లిదండ్రులు అన్ని రంగంలో ఆ విద్యార్థి కి ప్రోత్సహించడంలో రాణించరాని,చిన్నతనం నుంచి ఇలాంటి క్రీడలు సాధనకు తల్లిదండ్రుల అన్నీ విధాలుగా అండదండలు ఉండటం వల్ల ఈ విజయానికి కారణమనీ పలువురు అంటున్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 05(నిజం చెపుతాం)నిజాంపేట్ మండలం మునిగే పల్లి గ్రామానికి చెందిన నిషాద్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం సాయంత్రం వారి ఇంటికీ వెళ్లి అందజేసారు..వారు గ్రామస్తులతో మాట్లాడుతు ఎవ్వరూ అధైర్య పడవద్దని ఎల్లవేళలా అండదండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీలు అమలు చెయ్యలేదు.అన్నారు.వారితోపాటు గ్రామ సర్పంచ్ నవాబ్ పటేల్ ,నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, మండల వైస్ ఎంపీపీ సాయి రెడ్డీ,నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వర్ చారీ, చెప్ట సర్పంచ్ సంగప్ప , నిజాంపేట్ ఉప సర్పంచ్ రాంచందర్ రావు,గ్రామస్తులు మన్నె లింగం, పోచి గొండ, బాయిని శేఖర్, బోయిని అశోక్, ఎన్.భూమయ్య పుట్టి కాశయ్య, చిలప్పల్లి దుర్గయ్య, బీ.పోచయ్య, అంబదాస్ రెడ్డి, బీ సాయి రామ్, ఎండీ ఖలీల్, సయ్యద్ ఇసా,మేతరి సాయులు, కుర్మా నిగొండ, దేవ్గొండ, బద్దం నారాయణా రెడ్డీ, ధర సిమాన్, బోయిని సంగయ్య,మేఘ తాండా వసూలు, రాజు, టికరం, చింటూ తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛధనం - పచ్ఛధనం కార్యక్రమం లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 05 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్ఛదనం మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛధనం - పచ్ఛధనం కార్యక్రమని పచ్చ జెండా ఊపి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం - పచ్ఛధనం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుంది.ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటాలి, గతంలో అడవిలో చెట్లు నరకడం వల్ల అడవి ఇపుడు అంతరిచిపోయింది. ఫారెస్టులో మొక్కలను నాటాలి అని తెలియచేశారు.తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తిరణ శాతం తక్కువ ఉండడం వల్ల వర్షపాతం చాలా తక్కువగా ఉంది కావున మొక్కలను నాటి విస్తీర్ణ శాతం పెంచినట్లయితే వర్షపాతం బాగుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ నాయక్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని కలిసిన గిరిజన నాయకులు**



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 05 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-అమనగల్ మండలం పరిధిలోని శంకర్ కొండ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దయ్యాల బొడు తాండకు. కత్వా వాగు వంతెన నుంచి దయ్యాల బొడు తండా వరకు సుమారు 500 మీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు లేక గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో గ్రామ మాజీ వార్డు మెంబర్ రాజు నాయక్,కసిరెడ్డి నారాయణరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి దయ్యాల బొడు తండాకు బీటీ రోడ్డు వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూవజన నాయకులు శ్రీను నాయక్,నవీన్ నాయక్,రమేష్ నాయక్,రాజేష్ నాయక్,విజయ్ నాయక్,వినోద్ నాయక్,సాయి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్ఛదనంపై గ్రామాల్లో అవగాహన ర్యాలీలు



దేవరకద్ర /కొత్తకోట ఆగస్టు 5 (నిజం న్యూస్)బీ పారిశుద్ధ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం కొత్తకోట మండల పరిధిలోని నాటవెల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ ఏపిఎం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు యువకులు అధికారులు ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ పురావీధుల్లో ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ ఏపిఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నిరు నిలుపుదల చేయాలని మురుగు గుంతలు పూడ్చివేసి తాగునీటి వనరుల శుభ్రత పాటించడం క్లోరినేషన్ , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, స్థానిక నాయకులు, ఎస్ హెచ్ జిలు, యువకులు, మహిళా సంఘాలు, వార్డు సభ్యు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమనగల్ మండలంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటన - ఎంపీడీఓ కుసుమ మాధురి



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 05 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా అనగా మంగళవారం ఉదయం. 10 గంటలకు అమనగల్లు మండలం పరిధిలోని చింతలపల్లి గ్రామ పంచాయతీ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అమనగల్ మండల ఎంపీడీఓ కుసుమ మాధురి అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరుకానున్నారని పత్రిక ప్రకటన విడుదల చేశారు. కావున ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత , కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 ( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి మొక్కలు నాటారు, సోమవారం నుండి ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను కచ్చితంగా కాపాడుకునే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు,పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని ఈరోజు నాటిన ఒక చిన్న మొక్క రేపు పెద్ద వృక్షమై 100 ఆక్సిజన్ సిలిండర్లకు సమానంగా ఆక్సిజన్ పంచుతుందని కొనియాడారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ముద్దాం శ్రీనివాస్ యాదవ్ , బాలకృష్ణ గౌడ్ ,బంటి గౌడ్, పాపిరెడ్డి, ఐలేష్ కురుమ, జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ చందన చౌహాన్ , సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ డి డి చంద్రశేఖర్, ఎ ఈ నరసింహారావు, ఎంటమాలజీ ఏ ఈ నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్,కమ్యూనిటీ ఆఫీసర్ వాణి దేవి , ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు, వేణుగోపాల్, జిహెచ్ఎంసి ఆర్ పి లు రాణి, రుక్మిణి,సరిత, రేణుకా, మల్లేశ్వరి, జమున, అరుణ మొదలగు వారు పాల్గొన్నారు,

## ప్రతి ఉద్యోగికి బదిలీ సహజం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 05 ( నిజం న్యూస్) ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని విధి నిర్వహణలో మంచిగా పనిచేసి మంచి గుర్తింపు పొందాలని ఇంచార్జి జడ్పీ సీఈవో రాజేశ్వరి అన్నారు. బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి ఖైరతాబాద్ కు బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి జడ్పీ సీఈఓ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ కలీల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి గత ఐదున్నర ఏళ్లలో జిల్లాలో బిసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందడం జరిగిందని జెడ్పి సీఈవో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం కృష్ణమా చారి ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ హాస్టల్ ల వార్డెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట బ్యాంక్ వద్ద రుణాల కోసం రైతుల పడిగాపులు




నిజం చెప్తాం ఆగస్టు 5 (ఊరుకొండ ) ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో రైతులు ప్రజలు లైన్లో నిలబడి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతుల రుణమాఫీ రుణాలు తీసుకున్న వారి యొక్క లోను మాఫీ అయిందో లేదో తెలుసుకోవడానికి మరియు మాఫీ అయినటువంటి రుణాన్ని రెన్యువల్ కోసం కొత్త లోన్లు కోసం బ్యాంకు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం రేపు రా పో మళ్ళీ ఎల్లుండి రాపో అని తిప్పుతూ కాలక్షేపం చేస్తున్నారు. నిత్యం ఏదో ఒక పని చేసుకొని వ్యవసాయం చేసుకునే రైతులు ఇటు బ్యాంకుల చుట్టూ తిరగడానికి సరిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ రైతుల కోసం బ్యాంక్ అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

## స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం - - పచ్ఛదనం కార్యక్రమన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఈ సందర్భంగా వార్డ్ కార్యాలయం వద్ద మొక్కల పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ . స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్ఛదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం -పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను, అధికారులను కోరిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యు బి డి మేనేజర్ లోకేష్, శ్రావణి, ఏ ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఏఎంసి శానవాజ్, ఆనంద్, వార్డ్ ఆఫీసర్ రాజుగౌడ్, మరియు స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## సాధనలో సరస్వతీ పుత్రుడు శివకుమార్ యాదవ్

**- మాజీ జెడ్పిటిసి పి.జె బాబు , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 05 (నిజం న్యూస్)బీ దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట పట్టణానికి చెందిన దేశి శివకుమార్ యాదవ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈఈ) ఇరిగేషన్ శాఖలో గెజిటెడ్ అధికారిగా ఉద్యోగం సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పి.జె బాబు , మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ కృషితో నర్తి దుర్భిక్షం అన్నట్లు సాధారణ పేద కుటుంబంలోని దేశి నారమ్మ శాంతన్న దంపతుల కుమారుడు శివ కుటుంబ కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువులు కొనసాగించి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం సాధించడం హర్శించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. సరస్వతి పుత్రునిగా సాక్షాత్కరించి ప్రభుత్వ కొలువును సాధించుకోవడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పీజే బాబు , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయెజ్ , కృష్ణారెడ్డి , నరేందర్ సాగర్ , పెంటన్న యాదవ్ ,నంద వెంకటేష్ , రాములు , బాలయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న వడ్డీ వ్యాపారిని పట్టుకోండి అని ఎస్పీ కి ఫిర్యాదు చేసిన బాధితులు

**- వడ్డీ వ్యాపారిని పట్టుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కు ఫిర్యాదు.**






తెలకపల్లి ఆగస్ట్ 05 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం పరిధిలోని నడిగడ్డ గ్రామంలో చేతులెత్తేసిన వడ్డీ వ్యాపారి డబ్బులు వసూలు చేసి పారిపోయిన జహీర్ అలియాస్ (చోటేమియా )ను పట్టుకొని డబ్బులు ఇప్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ (ఐ.పీ.ఎస్) కు ఫిర్యాదు చేసిన బాధిత మైనార్టీలు.దాదాపు 150 మంది మైనార్టీ వ్యక్తుల వద్ద అధికవడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు వసూలు చేసిన వడ్డీ వ్యాపారి చోటేమియా.గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న చోటేమియా. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయటానికి వచ్చిన బాధితులకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ చోటే మియాని వెంటనే పట్టుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మైనార్టీ నాయకులు ఖాజా బాబా, మైనార్టీ నాయకులు బాధితులు తదితరులు ఉన్నారు.

## హాస్పిటల్ కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్.ఎం.ఓ కు వినతి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఆగస్టు 5 (నిజం చెపుతాం న్యూస్) సోమవారం నాడు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్%డ% ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ సుజాత గారికి కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆమెకు ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ బాన్సువాడ ఏరియా%డ% ఎం సి హెచ్ హాస్పిటల్ లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్, శానిటేషన్ కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ నుండి రావాల్సిన మూడు నెలలు ( మే, జూన్, జులై ) బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు నెలల తరబడి వేతనాలు కార్మికులకు చెల్లించకపోవడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి కాంట్రాక్టర్%డ% ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోసంతోష్ గౌడ్, కమర్ అలీ, సురేఖ, సరోజ, ధనుంజయ్, రాజేశ్వరి,గంగారం, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**- 101 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్షి చెక్కులు పంపిణీ**



కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 05 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 101 మంది లబ్ది దారులకు చెక్కులు పంపిణీ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి మండల, మున్సిపాలిటీలోని వివిధ గ్రామాలకు చెందిన 101 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ నాయక్.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్. మున్సిపల్ కౌన్సిలర్స్,ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కాశీనాథ్ మందిరాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 05(నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణంలోని పురాతన కాశీనాథ్ ఆలయంలో శ్రావణమాస ప్రారంభ సోమవారం పురస్కరించుకుని నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, ఎంబిఆర్ యువసేన అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, యువ నాయకులు మహేందర్ గౌడ్, సాయి యాదవ్, సాయి సెట్, నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సోదరునికి అండగా ఉంటా..



రామగుండం ఆగస్టు 5 నిజం న్యూస్.రామగుండం నియోజకవర్గంలో..అత్యధిక యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు చేయాలి. నియోజకవర్గ స్థాయి, యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు.రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యం లో బాగంగా.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ స్థాయి, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఉన్నా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్న అభ్యర్థులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలి కావున అభ్యర్థులు ఆగస్టు 05 నుండి సెప్టెంబర్ 05 వరకు జరగనున్న యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి, తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గన్ని అత్యధిక సభ్యత్వాలు చేసి రాష్ట్రం లోనే మొదటి స్థానం లో నిలిచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పలు సమస్యలపై ప్రస్తావించా.. రామగుండం ఎమ్మెల్యే

రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. ఇప్పటివరకు వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ..అన్ని పార్టీల నాయకులకు ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని, కానీ బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చిన సమయాన్ని వృధా చేశారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదలను కప్పి పుచ్చే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసాను కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత 35 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రామగుండం లో నూతన విద్యుత్ కర్మాగారం తో పాటు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించానని, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాజ్ ఠాకూర్ తెలిపారు. రామగుండంలో 800 విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తాం అని అన్నారు.రుణమాఫీ భారత దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమైంది.గత ప్రభుత్వం పాలన 10 సంవత్సరాలలో స్పోర్ట్స్ ను పట్టించుకోకపోవడం తొ స్పోర్ట్స్ రంగ%శీ% అనేది కంప్లీట్గా.. కోమాలోకి పోయింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వేలుబేల్లి లో ఘనంగా ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

**- తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యం**
**- ఎం ఎల్ హెచ్ పి థెరిస్సా**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు5(నిజం న్యూస్ )ఆగష్టు 1 నుండి 7 తారీకు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున కొత్తగూడ , మండలంలోని వేలుబెల్లి లో ఎం ఎల్ హెచ్ పి థెరిస్సా అంగన్వాడీ టీచర్, ఆశా, ఏఎన్ఎంలు బాలింతలకు, గర్భిణీలకు అవగా హన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగాఎం ఎల్ హెచ్ పి థెరిస్సా మా ట్లాడుతూ అమృతం కన్నా విలువైనది అమ్మ పాలు, చంటిబిడ్డ కు ఆరోగ్యంతో పాటు పుష్టికరమైన పోషణను అందించి, ఆరో గ్య సమాజాన్ని నిర్మించే ఉద్దేశ్యంతో, అంతరాలను తొలగించి తల్లి పాల ప్రాముఖ్యతను చాటుదాం, అనే నినాదంతో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు, ముర్రు పాల ప్రాముఖ్యత బిడ్డ పుట్టి నప్పటినుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే అందించడం, ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు అందించే అదనపు ఆహారంపై బాలింతలకు, గర్భిణీలకు అవ గాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు, ఇదే విధంగా విద్యార్థుల తోని ర్యాలీనిర్వహించడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు , ఎఎన్ఎం శివ రాణి ఆశా వర్కర్లు అవంతిక మరియు అంగన్వాడీ టీ చర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు గ్రామ పంచాయతీ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

# స్వచ్ఛదనము పచ్చదనము ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 5 నిజం న్యూస్ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని పధర్వ డివిజన్ ధర్మారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివ కుమార్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం ద్వారా ప్రజలు పరిశుభ్రత పట్ల ఏ విధంగా ప్రముతంగా ఉండాలని ప్రధానంగా దోమలు నివారణ పట్ల ఏ విధమైన జాగ్రత్తలు ఉండాలనే పలు విషయాలపై అవగాహన కలుగుతాయి అన్నారు. ఈ వర్షాకాల ప్రజలు ఇంటి చుట్టూ మురుక్కు నీరు గుంతలు వేస్ట్ వాటరు నిల్వ ఉండకుండా ఆగకుండా పరిశుభ్రంగా చూసుకోవాలి అన్నారు. అలా ఉంటే దోమల ద్వారా క్రిమ కీటకాల ద్వారా జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది కావున తగు చర్యలు తీసుకోవాలని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ వార్డ్ ఆఫీసర్ మల్లికార్జున్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృంద సిబ్బంది మెప్మా ఆర్పీలు సి ఓ లు సిబ్బంది అర్ సి లు అర్బన్ మలేరియా సిబ్బంది మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సిబ్బంది విద్య కమిటీ చైర్మన్ స్థానిక ఉద్యోగులు గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం... పచ్చదనం ను జయప్రదం చేయాలి

**- గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి.**



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 05:కురవి మండల కేంద్రంలో సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 9 వరకు ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని లో భాగంగా గ్రామపంచాయతీ లోని గ్రామసభ నిర్వర్తించి,గిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలతో గ్రామలో ర్యాలీ నిర్వర్తించడం జరిగింది.గ్రామప్రజలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కోరారు.కురవి గ్రామ పంచాయతీ అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాలు వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామాల్లో చెత్తను తొలగించి,మొక్కలు నాటాలని,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని,త్రాగునీరు కలుషితం కాకుండా,మురుగు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత,ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.ప్రజా ప్రతినిధులతో పాటు,యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు.మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని,పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛతనం పచ్చదనం దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిరి మోహన్రావు, జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వహిద్,గిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డి.సి,శర్మ,హెచ్.డబ్ల్యూ.ఓ,పద్మ,పి.డి అనిల్ కుమార్,సీనియర్ నాయకులు బెడద కృష్ణమూర్తి,బాజే వీరభద్రం,ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న,సీనియర్ నాయకులు కత్తి వెంకన్న,దైద రవీందర్,తోడుసు ఉమేష్,కంచం నాగరాజు,గడిల వినోద్, ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# గాడేపల్లి లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గద్దె బాబు





వరంగల్ ప్రతినిధి ఆగస్టు 5 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఆధ్వర్యంలో స్వచ్ఛదము పచ్చదనము కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ గాడి పెల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసినటువంటి స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమం పాల్గొని మాట్లాడుతూ స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి విద్యార్థులు చే మున్సిపల్ సిబ్బంది మరియు గ్రామ యువకులు ప్రజలు ర్యాలీలో పాల్గొనడం జరిగింది ర్యాలీలో విద్యార్థులు నినాదాలతో గ్రామ నినాదాలు చేసుకుంటూ తిరగడం జరిగింది . ఈ వర్షాకాలం సీజన్లో ఇండ్ల చుట్టుపక్క ప్రాంతాల్లో మురికి నీరు గుంతలు అలాంటివి ఉండకుండా జాగ్రత్తగా పాటించాలని అన్నారు. కాళీ ప్లాస్టిక్ డబ్బాలు కానీ కొబ్బరి ఉండకూడదు వాటి వలన నీరు ఆగి దోమలు క్రిములు కీటకాలు తయారవుతాయని దానివల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు వస్తాయని అందువలన ఇంటి చుట్టూ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకన్న సార్ మాట్లాడుతూ పచ్చదనము స్వచ్ఛదనము కార్యక్రమం ఫస్ట్ రోజు స్కూల్లో ఏర్పాటు చేయడం బాగుందని అందుకు కార్పొరేటర్ స్పెషల్ ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది గ్రామ యువకులు ప్రజలు గ్రామానికి సంబంధించిన ఉద్యోగస్తులు పాల్గొనడం చాలా మంచి విషయం అన్నారు. మా స్కూల్లో ఎలాంటి కార్యక్రమానికైనా ఎలాంటి ప్రోగ్రాం కైనా కార్పొరేటర్ మున్సిపల్ అధికారులు గ్రామ యువకులు గ్రామస్తులు గ్రామ ఉద్యోగస్తులు ఎప్పుడైనా రావచ్చు హాజరు కావచ్చు అని అన్నారు. మన పాఠశాల విద్యార్థులకు ఎనిమిది మందికి రోటరీ క్లబ్ వరంగల్ అందజేసిన సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిఆర్ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్ స్పెషల్ ఆఫీసర్లు సతీష్ కృష్ణ జవాన్ శ్రీధర్ ఉపాధ్యాయ బృందం ప్రవీణ్ కుమార్ పాపిరెడ్డి కుమారస్వామి కృష్ణవేణి సంధ్యారాణి వినోద సరళ కవిత గ్రామస్తులు పసునూరి వీరస్వామి జనుపాల హరీష్ విజయ భవాని యాదలక్ష్మి లక్ష్మి శ్రీలత శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించిన స్పెషల్ ఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్



మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 5 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం కందికొండ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి వారి ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటిని నిలువ లేకుండా చూడాలని అలాగే ప్రతి ఒక్కరు వారి బాధ్యతగా చెట్ల పెంపకం చేయాలని కోరారు అప్పుడే ప్రజలకు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని శుభ్రం చేస్తున్నారని ట్రాక్టర్ తిరుగుతున్నప్పుడు మీ బాధ్యతగా చెత్తను ట్రాక్టర్ లో వెయ్యాలని గ్రామస్తుల సహకారంతోనే పరిశుభ్రత పాటించగలమని ఆయన కోరారు అనంతరం స్పెషల్ ఆఫీసర్ గ్రామంలో తిరుగుతూ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని కార్యదర్శికి తెలిపారు తర్వాత గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ,హెచ్ఎం రామకృష్ణ ,ఎఫ్ ఎ నాగేంద్ర చారి, అంగన్వాడి కార్యకర్తలు స్రవంతి ,దివ్య, సి ఎ రమాదేవి, సంధ్యారాణి, డ్వాక్రా అధ్యక్షురాలు బయ్య స్వాతి, గ్రామపంచాయతీ సిబ్బంది బి శ్రీను ,తోట ప్రశాంత్, కొర్ని శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఛలో అమృత్ సర్ కు బయలుదేరిన నర్సంపేట నియోజకవర్గ బీసీ నాయకులు

**- బీసీ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 5(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఛలో అమృత్ సర్ (పంజాబ్) రాష్ట్రంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఈ నెల 7 వ తేదీన జరిగే జాతీయ ఓబీసీ మహాసభ కు సోమవారం నర్సంపేట నియోజకవర్గం నుండి వెళ్లడం జరుగుతుందని అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ జెండాను ఊపి ప్రారంభించారని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న బీసీ ల జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్లను కల్పించాలని అదే విధంగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో తలపెట్టిన పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ హాలో బీసీ... ఛలో అమృత్ సర్... కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గం నుండి 20 మంది బయలుదేరి వెళ్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి వెంటనే చట్ట సభలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి లు ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో కూడిన ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ హాలో బీసీ... ఛలో అమృత్ సర్... సభకు రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్ మేర, జిల్లా కార్యదర్శి గూడూరు బాలాజీ మేర, నర్సంపేట నియోజకవర్గ నాయకులు చెన్నూరి రవి ముదిరాజ్, నెక్కొండ మండల నాయకులు మధ్రి క్రాంతి కుమార్ పెరక, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల నాయకులు మరుపల వీరస్వామి కురుమ, బీసీ నాయకులు కొలిపాక సుధాకర్, సాంబరాతి మల్లేశం రజక, సంకటి మల్లయ్య గౌడ్, పెండ్యాల కృష్ణ ముదిరాజ్, కాలకొండ సత్యం చారి, ఎద్దు మల్లేశం యాదవ్, మంగిశెట్టి సారంగపాణి, అక్కల శివ లు పాల్గొన్నారు.ర్సంపేట నియోజకవర్గ బీసీ నాయకులు

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

వరంగల్ ప్రతినిధి ఆగస్టు 5 నిజం న్యూస్ అనవోలు మండలం పంతిని గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు మొక్కలు నాటే కార్యక్రమంలో స్వచ్ఛదనం పచ్చదనం భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ యందు ఎస్సే రైటింగ్ రాత పరీక్షలు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది సమావేశంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్ కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం మన గ్రామ పరిసర ప్రాంతాల్లో మరియు పాఠశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంటే డెంగి మలేరియా వ్యాధులు రాకుండా ఉంటాయి గ్రామంలో విరి విరిగా చెట్లు నాటి కాలుష్య వివరించేందుకు కృషి చేయాలని కాబట్టి వీటన్నింటిని గురించి ఇంకా ఎక్కువ అవగాహన పెంచి అందరి ఇండ్లలో కూడా దోమలు భేదా లేకుండా పూల కుండీలు తదితర ప్రాంతాల్లో నీరు దిల్వా లేకుండా చూసుకోవాలి ఇలా ఈ ఐదు రోజులు పాటుగా మనం రోజుకు ఒక కార్యక్రమం పెట్టుకోవాలని అధికారులు ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ బృందం మండల అధికారులు గ్రామ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 5 నిజం న్యూస్ వరంగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చెట్లు నాటే కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అటవీ శాఖ దేవాదాయ శాఖ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పాల్గొని మాట్లాడుతూ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మున్సిపాలిటీ కార్యాలయములలో స్కూళ్లలో మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా ఆ మొక్కలను పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. చెట్లు పెంచడం వలన మంచి వాతావరణం వర్షాలు సరైన సమయంలో పడతాయి అన్నారు. ముఖ్యంగా ఈ వర్షాకాలం రోజులలో మన ఇండ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి ప్లాస్టిక్ బాటిల్ గాని డబ్బాలు గాని నీరు గుంతలలో ఉండడం గానీ వాటి ద్వారా దోమలు తయారవుతాయి దాని వలన ఆరోగ్యం సమస్యలు ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి అందువలన ఈ వర్షాకాలంలో సీజన్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అందుకు సంబంధించిన మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చినా ముఖ్య అతిథులు మరియు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ ఎంపీ కడియం కావ్య వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామరెడ్డి వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య సత్య శారద దేవి మున్సిపాలిటీ కమిషనర్ అశ్విని తానాజీ వాకిడే టిపిసిసి ఎస్టి సెల్ కోఆర్డినేటర్ రాజపురం సాంబయ్య ఏకలవ్య మున్సిపాలిటీ కార్మికుల అటవీశాఖ ఉద్యోగుల మున్సిపాలిటీ ఉద్యోగులు తదితరులు మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం

**- నిజం వార్తకు స్పందించిన అధికారులు.**



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 05: అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్ నిజం పత్రికలో అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం అనే కథనానికి ప్రచురించిన వార్తలు చూసి సంబంధిత ఎమ్మార్వో ని చరవాణిలో సంప్రదించగా అధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహం పక్కనున్న ఇంటి యజమానికి ఆదేశాలనివ్వడంతో అంబేద్కర్ విగ్రహానికి దుమ్ము ధూళి సిమెంట్ పడకుండా విగ్రహం చుట్టు సైడ్ క్లాత్ ను ఏర్పాటు చేయడం జరిగింది.అంబేద్కర్ విగ్రహం మీద పడ్డ సిమెంటు దుమ్ము ధూళి అలాగనే ఉండిపోయింది.దీనితో విగ్రహం మీద ఉన్న దుమ్ము ధూళి పరిస్థితి ఏంటని ప్రజల్లో విస్తృత చర్చకొనసాగుతుంది.అధికారుల చర్యలు అటుంచితే ఇంతజరుగుతున్న జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకున్న దళిత నాయకులున్నా ఘటనపై స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటో పాలుపోకున్నది.

# రెండూ తెలుగు రాష్ట్రాల స్వచ్ఛంద సేవా సంస్థలకు అవార్డులు ప్రధానం

**- చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వారికి శ్రీకాళహస్తిలో సేవా అవార్డు**



వెంకటాపురం(నూగూరు)ఆగష్టు/5 ములుగు జిల్లాకి చెందిన చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో అరుదైన గౌరవం దక్కింది. 04/08/2024 ఆదివారం నాడు శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి వారి పదవ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రల స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించారు. అందులో భాగంగా నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న చేయూత ఫౌండేషన్ ను ఎంపిక చేసిన యువతరం సంస్థ ప్రతినిధులు చిడెం సాయి ప్రకాష్ కు మెమోంటో అందించి, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల అన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ పెట్రో కార్, హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాలను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్








రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ.. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి దయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి, ప్రజల సమస్యలను చట్టపరిధిలో తీర్చాలని ఉద్దేశ్యం తో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలిసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ కోసం బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్, హైవె పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ అంతరాయం కలగకుండా.. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాదితులకు తక్షణ సహాయం అందించడం కోసం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడం కోసం ఈరోజు పెట్రో కార్ ,హై వే పెట్రోలింగ్ వాహనాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరెట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని పెట్రో కార్,రక్షక్ మరియు హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు ఎం,టి.ఓ లు,ఐటీ కోర్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్లతో కలిసి కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణ,ట్యాబ్స్ పనితీరు, వీ హెచ్ ఎఫ్ సెట్ పనితీరు, జీ పీ స్ పనితీరు, టూల్ కిట్స్ తనిఖీ చేసి వారు నిర్వహిస్తున్న విధుల గురించి డ్రైవర్స్ ని అడ్మిన్ అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ డిసీపీ అడ్మిన్ మాట్లాడుతూ..... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు, ఇతర అధికారులకు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. విధులలో ఉన్నపుడు పోలీసు యునిఫామ్ తప్పని సరిగ ధరించాలి. డ్రైవింగ్ సమయంలో ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించండి.ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు. మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. వాహనాన్ని ప్రభుత్వ విధులకు మాత్రమే వినియోగించాలి. పోలీసు వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, టైర్లు, అద్దాలు, ఇంజిన్, మైక్, లూబ్రికెంట్లు, బ్రేకులు మరియు జీపీస్ వ్యవస్థను నిరంతరం తనిఖీ చేయాలి. పెట్రో కార్ వాహనంలలో.. ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. పెట్రోల్ వెహికల్, హైవే పెట్రోలింగ్ వెహికల్ మూమెంట్ ని ఐటీ కోర్ టీమ్ , పిసిఆర్ టీమ్ ఎప్పుడు గమనిస్తూ.. ఉంటాయని తెలిపారు.విధుల్లో అలసత్వం ప్రదర్శించినట్లయితే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, శ్రీధర్, ఐటి %ం% సి ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,పెద్దపల్లి జోన్ ఎంటిఓ కన్న మధు, బెల్లంపల్లి ఎంటిఓ సంపత్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్,ఎస్ఐ రాణి, వినోద్, ఐటి కోర్ హెడ్ కాన్స్టేబుల్ రాము, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 5(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మంత్రివర్యుల చేతుల మీదుగా మెడికల్ కళాశాలను ప్రారంభిస్తామన్నారుఈ విద్య సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి క్లాసులు ప్రారంభిస్తామని అన్నారు అదేవిధంగా వైద్య బృందంతో కలిసి కాలేజీ మొత్తం తిరుగుతూ అన్ని భవనాలను మరియు వైద్య పరికరాలను పరిశీలించారు.త్వరలోనే వైద్య కళాశాలను (ఆసుపత్రి )ప్రారంభించి ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వైద్య బృందం మరియు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ మండలమరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో.. పాల్గొన్న రామగుండం నగర మేయర్




రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని విజయవంత%శీ% చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ కోరారు. సోమవారం 30 వ డివిజన్ లో స్వచ్ఛదనం %- % పచ్చదనం కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికై స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అన్నారు. డివిజన్ లోని ప్రధాన పెద్ద కాలువ దాటడానికి యుద్ధ ప్రాతిపదికన కొత్త వంతెన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గుంతల్లో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు . డివిజన్లలో అవసరమైన రోడ్లు , ఇతర అభివృద్ధి పనుల జాబితా తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కాగా అంతకుముందు నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ 30 వ డివిజన్ తో పాటు, పలు డివిజన్ లలో పర్యటించి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం మేడిపల్లి సెంటర్ నుండి ఎన్ టి పిసి పెట్రోల్ బంక్ వరకు జెడ్ పి హెచ్ ఎస్ , టి టి ఎస్ , ఎన్ టి పి సి విద్యార్థులు , ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్ లు , స్వశక్తి మహిళలతో నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నారు. తొమ్మిదవ డివిజన్ జనగామ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమ%శీ% లో మేయర్ పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో డివిజన్ లలో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రోడ్లు శుభ్ర పరచడం , పాత కూలర్లలో ఉన్న నీటిని తొలగించడం , ఖాళీ స్థలాల్లో ముళ్ళ చెట్లు , పొదల తొలగింపు , కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయడం , బ్లీచింగ్ పౌడర్ చల్లడం , పరిసరాల పరిశుభ్రత . తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బంది కి అందజేయడం పై మెప్మా విభాగం ఆర్ పిలు , స్వశక్తి మహిళల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో అంటువ్యాధుల నివారణ పై అవగాహన కల్పించారు.

## ఎల్లాయిగూడెం పాఠశాల ను సందర్శించిన జడ్పీ సీఈఓ



చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగష్టు 5(నిజం న్యూస్ )మధ్యాహ్న భోజనం ,పాఠశాల పరిసరాలను పరిశీలించి హెచ్ మ్ కు అబినందనలు తెలిపిన సీఈఓ
చెన్నారావుపేట మండలం ఎల్లాయిగూడెంగ్రామ,ప్రాథమికోన్నత పాఠశాలను స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాలో భాగంగా సీఈఓ ,మండల స్పెషల్ ఆఫీసర్ ,ఎంపీడీఓ శ్రీ వాణి లు పాఠశాలను సందర్శించడం జరిగింది ఇదే సమయం లో మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనం ,పాఠశాల పరిసరాలను ,టీచర్ ల పనితీరును పరిశీలించిన అధికారులు హె ఛ్ మ్ ను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు .కార్యక్రములో మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, ఎంపీడీఓ శ్రీ వాణి ,పాపయ్య పేట హెఛ్ మ్ ప్రభాకర్ రావు స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ ఆంగోత్ భద్రయ్య ,టీచరు లు సత్యనారాణ ,స్వామి ,యాకయ్య ,పావని ,రాణి ,సునీత పంచాయతీ కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల అందజేత మానవత్వాన్ని చాటుకుంటున్న గాదె సుధాకర్



రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. రామగుండం నియోజకవర్గంలోని,అంతర్గాం మండలం తేదీ:- 5 -8 - 2024, సోమవారం రోజున అంతర్ గామా మండలంలోని, ఆకెనపల్లి గ్రామంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాదే సుధాకర్ స్వర్గీయ ఉప్పులేటి జోగు పోచయ్య ఇటీవల అనారోగ్యంతో పరమపదించిన సందర్భంగా సోమవారం రోజున వారి దశదినకర్మ కార్యక్రమానికి, కుటుంబ సభ్యులకు 25 కేజీ రైస్ బ్యాగు తోపాటు, సంబంధిత వస్తువులను అందజేయడం జరిగినది. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. గతంలో ఆకెనపల్లి గ్రామంలో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించానని ఎవరికైనా ఆపద వస్తే తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని బాధ్యత గల వ్యక్తిగా అకెనపల్లి గ్రామంలో ఏ కుటుంబానికి సమస్య వచ్చినా అండగా ఉంటానని ప్రజా సేవే నా ప్రథమ కర్తవ్యం అని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోగు పోచయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మర్రి రాజ్ కుమార్,గెల్లు కుమార్,అద్దూరి రాజయ్య,ఉప్పులేటి శంకర్,ఉప్పులేటి రాజేందర్,మెండే శ్రీను,ఆకుల రాము,ఉప్పులేటి రాకేష్, ఉప్పులేటి సాయి,ఉప్పులేటి

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వారికి శ్రీకాళహస్తిలో సేవా అవార్డు

ఏటూరునాగారం ఆగస్టు5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లాబ్యూరో:ములుగు జిల్లాకి చెందిన చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో అరుదైన గౌరవం దక్కింది. 4 తేదీన ఆదివారం నాడు శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి వారి పదవ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించారు. అందులో భాగంగా నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న చేయూత ఫౌండేషన్ ను ఎంపిక చేసిన యువతరం సంస్థ ప్రతినిధులు చిదెం సాయి ప్రకాష్ గారికి మెమొంటో అందించి, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల అన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొనడం జరిగింది.



## గోదావరిఖని పట్టణములో నీ ,పలు సమస్యల గురించి అదనపు కలెక్టర్ కు వినతి



రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. గోదావరిఖని లోని ముంపు ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం రాకముందే కరకట్ట 5 కిలోమీటర్ల నిర్మించాలి.తక్షణమే గోదావరిఖని కి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించాలి అవినీతికి పాల్పడి .. ఆరోపణలు ఎదుర్కుంటున్న, సబ్ రిజిస్టర్ పై సమగ్ర విచారణ చేయాలి.రామగుండం నగర పాలక సంస్థలో స్త్రినిధి సంస్థ త్వరితగతిన ఏర్పాటు చేయాలి.33వ, డివిజన్ లోని అంగన్ వాడి కేంద్రానికి సొంత భవనం ఏర్పాటు చేయాలి.5వ ఇంక్లైన్ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఆవరణ లోని ఖాళి స్థలంలో నూతన భవనం ఏర్పాటు చేయాలి. ఈ సమస్యలపై అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన,మద్దెల దినేష్.

## స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**

**- మున్సిపల్ కమిషనర్ క శాంతి కుమార్**



తొర్రూర్ ఆగస్ట్05(నిజం న్యూస్) పురపాలక సంఘం కౌన్సిల్ తొర్రూరు ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి. కమిషనర్ శాంతి కుమార్ తో కలిసి స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అక్కడి నుండి బస్టాండ్ వరకు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు పాఠశాల విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం,మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు మెడికల్ సిబ్బంది, ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం ఈరోజు నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మన చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తొర్రూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ తొర్రూరు దిశగా ముందుకు తీసుకవెళ్ళడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నడవాలని అన్నారు ఇంత పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ గారికి అలాగే ఈ ర్యాలీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు,పాఠశాల యాజమాన్యానికి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ టి. కృష్ణమోహన్ రెడ్డి స్వచ్ఛద నం పచ్చదనం స్పెషల్ ఆఫీసర్ గా చేసిన పనులను పరిశీలించడం జరిగింది.ర్యాలీలో పాల్గొన్న మరియు విద్యార్థులు చేత పాఠశాల మైదానంలో మొక్కలు నాటడం జరిగింది స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది చేత కళాశాల మైదానంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము. పేర్ల యమునా జంపా. దొంగరి రేవతి శంకర్.కర్నే నాగజ్యోతి నాగరాజు. గుగులోత్ శంకర్. కొలుపుల శంకర్. బిజ్జాల అనిల్ మాధవి. కో ఆప్షన్ సభ్యులు. మహమ్మద్ జలీల్. కుర్ర కవితా శ్రీనివాస్. మేనేజర్ కట్టా స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. లక్ష్మీనారాయణ పాఠశాల పిడి ప్రవీణ్ రెడ్డి. వార్డ్ అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆధ్వర్యంలో రాంపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



గార్ల, ఆగస్టు 5, నిజం న్యూస్:- విషజ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరణతో పాటు పాటు మందుల పంపిణి డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్టాఫ్ ప్రముఖులచే చేసారు.వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆర్యోగ సమస్యల పారిష్కారంతో పాటు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా వందకు పైన ప్రజలు హాజర్కైనారు. అందులో ముఖ్యంగా గ్రామంలో 12 మంది జ్వరాలతో,3 ముగ్గురు విరోచనాలతో, మిగత వారు ఒళ్లు, కీళ్ల నొప్పులు, బిపి, సూగరు, చిన్న చిన్న పిల్లల సమస్యలు, మహిళల సమస్యలతో బాధపడుతున్న వారిని, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి గార్ల మండల సివిల్ ఆసుపత్రులకు సిఫార్సులు చేయటం జరిగిందని వైద్య సిబ్బంది తేలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్, కొమ్రరాజు జగదీష్ బాధవత్ రవి రామగిరి శ్రీను, సిహెచ్ఓ సక్కుబాయి, సూపర్వైజర్స్ ఇస్మాయిల్ వెంకటేశ్వరరావు విజయలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ రత్నాకర్ లలిత రజిత నందిని దివ్య ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ లో స్వచ్ఛదనం-పచ్చదనం




వెంకటాపురం(నూగూరు)ఆగష్టు/05 తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వెంకటాపురం మండలం లోని బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బర్లగూడెం, రామవరం, చిరుతపల్లి గ్రామాలలో అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆగష్టు 5 నుండి ఆగష్టు 9 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది అని పంచాయతీ ప్రత్యేక అధికారిణి ముత్తమ్మ అన్నారు.,తడి పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువు తయారు చేయుట సీజనల్ డిసీజ్ ల పైన అవగాహన కల్పించడం జరిగింది ..అనంతరం చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల నందు స్వచ్ఛదనం పచ్చదనం పైన వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది..గౌరవ మండల ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనినా గారు, బర్లగూడెం పంచాయితీ ప్రత్యేక అధికారి ముత్తమ్మ గారు, ,పంచాయతీ సెక్రటరీ మౌనిక ,ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు గారు మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి గారు అంగన్వాడి టీచర్లు,మహిళా సంఘాలు, ఆశాలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## పండ్లు పాలు పంపిణి కార్యక్రమం



వెంకటాపురం(నూగూరు)ఆగష్టు /05 స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణలో వాజేడు, వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ వేల్పుల తిరుపతి 9వ వర్ధంతి సందర్భంగా రెండు మండలాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండల అధ్యక్షులు చంద్రకళ మాట్లాడుతూ తిరుపతి మరణం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ కి తీరని లోటు అని, అతడు చేసిన సేవలను తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సూర్య, డాక్టర్ శివ, వెంకటాపురం వాజేడు మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ వలస రమేష్ ముఖ్య సలహాదారులు రాగం సాంబశివరావు,కుప్ప సాంబశివరావు, వేల్పల కిషోర్, వేల్పుల వెంకటేష్, బన్నీ, వంకాయల రాము, సాయి, ప్రసాద్, రవి, రంజిత్, మనోజ్, పానెం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి-మంత్రి సీతక్క

**- ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి.**

ఏటూరునాగారం(వెంకటాపురం)ఆగస్ట్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి (ఎడ్జర్లపల్లి లో అదనపు ఆరోగ్య ఉపకేంద్రం) ను ప్రారంభించిన మంత్రి.ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.సోమవారం వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరిఅనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్పి శివం ఉపాద్యాయ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సారి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అదేవిధంగా ఎడ్జర్లపల్లిలో ఎర్పాటు చేశామని తెలిపారు.ఈ కంటైనర్ ఆసుపత్రిలో



అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులోఅందేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని



మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెట్పిటీసీ పాయం రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహశీల్దారు, ఎంపి డి ఓ, ప్రాజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**- ఎస్సై తాజుద్దీన్**



ఏటూరు నాగారం ఆగస్ట్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో సోమవారం ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలనీ అన్నారు. డ్రగ్స్ నిర్మలన కరపత్రాలు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు.ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మాదకద్రవ్యాలు. యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం. యువతను కాపాడుకుందాం డ్రగ్స్ కరపత్రాలను పంపిణీ చేశారు.. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడ కాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు, అడిక్షన్‌గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు. యువత తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడి వ్యవస్థపై పనిచేసే శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తుంది అన్నారు .మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మాదక ద్రవ్యాలు కలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.కూడామత్తును చిత్తు చేద్దాం. డ్రగ్స్ ను నిర్మూలించడంలో విద్యార్థులు సైనికుల పనిచేయాలన్నారు.డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో విద్యార్థులు యువత ముందు వరుసలో ఉండాలని, ప్రజలను, విద్యార్థులను చైతన్యం చేయాలినీ వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరాతో పాటువాడకంఅంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలి పారు డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవనిహెచ్చరించారు. ముందుగా డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా ఏటూరు నాగారం ప్రధాన కూడలిలో పోస్టర్లు కరపత్రాలను అంటించారు. డ్రగ్స్ కరపత్రాలు పంపిణీ చేశారు.డ్రగ్స్ నియంత్రించడం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

## టి యూ డబ్ల్యూజే ఐజేయూ, గార్ల మండల నూతన కమిటి ఎన్నిక



గార్ల, ఆగస్టు 5, నిజం న్యూస్:- గార్ల మండల టీయూడబ్లూజే (ఐజేయూ) మండల ప్రథమ మహాసభ గార్ల మండలం కేంద్రంలోని స్థానిక కృష్ణతార ఫంక్షన్ హాల్ లో జరిగింది. మండల అధ్యక్షుడిగా నేలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రూపన్ శంకర్, ఉపాధ్యక్షుడిగా దువ్వా సతీష్ కుమార్, మరో ఇద్దరు ఉపాధ్యక్షులుగా వెంకట రమణ, కృష్ణ కుమార్, సహాయ కార్యదర్శి గా జాన్ ఖాన్, శాంతి కుమార్ కోశాధికారిగా మాదా శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా ఈశ్వర్ లింగం, వజ్రం నాగేశ్వరరావు. కార్యవర్గసభ్యులు గా వెంకటేశ్వర్లు రవిశంకర్ సురేందర్ నరసింహారావు తరుణ్ ఎడ్ల రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో టీయూడబ్లూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్, గందశరి రవి. గాడేపల్లి శ్రీహరి, ఎస్.కె బుడాన్, రావూరి ప్రశాంత్, గండి సీతారాం తోడేటి రాము , వెంకటరమణ యుగేందర్ ఎస్సై జీనత్ కుమార్, సిపిఎం నాయకులు కందునూరి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుండా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం




తంగళ్లపల్లి, ఆగస్టు 5, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ టెంపుల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్, డాక్టర్ సురసుర రాధాకృష్ణ ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్ విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. నిర్వహించిన హెల్తు క్యంపు ద్వారా 100మందికి పైగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సురసుర రాధాకృష్ణ, జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎండి. షాహేదా బేగం, దాసరి వెంకటేశం, జిల్లా నవీన్, కోడం మైసయ్య, కైరం కొండ బాలకృష్ణ, జక్కుల అన్వేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభించిన ప్రభుత్వ విప్



వేములవాడ,ఆగస్టు 5,(నిజం చెపుతాం)దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి భక్తుడికి శీఘ దర్శనం కలిగేలా సోమవారం బ్రేక్ దర్శనాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు.

## రామగుండం నగరానికి పూర్వవైభవం బంగారు భవిష్యత్తు తీసుకువచ్చే దిశగా ..అభివృద్ధి పనులు

రామగుండం ఆగస్టు 5, నిజం న్యూస్. రామగుండం నగరానికి పూర్వ వైభవం , బంగారు భవిష్యత్తు తీసుకొచ్చే దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు రూ 45.00 లక్షలతో.. చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేడిపల్లి సెంటర్ లో శిలా ఫలకం ఆవిష్కరించి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మాత్రమే కాకుండా టి యుఎఫ్ ఐ డి సి నిధులు 100 కోట్ల పనులకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు .అతి త్వరలో రామగుండం నగరం అభివృద్ధిలో గణనీయమైన మార్పు కనబడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో కొంత ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి పనులు చురుగ్గా సాగతున్నాయని అన్నారు. స్థానిక కార్పొరేటర్ల సహకారంతో డివిజన్ లోని చిన్న చిన్న పనులపై కూడా దృష్టి సారించి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో భాగస్వాములై సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు కొలువై ఉన్న రామగుండం నగరంలో కాలుష్యం పెరగకుండా ప్రతి ఒక్కరూ భాధ్యతతో ప్రతి ఇంట్లో మొక్కలు



పెంచడంతోపాటు, నగరపాలక సంస్థ నాటిన మొక్కలను సంరక్షించి నగరంలో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లపై నీళ్ళు నిలవకుండా గుంతలు పూడ్చడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ కాంత్ , కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కొలిపాక సుజాత , మహంకాళి స్వామి , ముస్తాఫా , ధాతు శ్రీనివాస్ , కల్వచర్ల కృష్ణవేణి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ జమీల్ , హన్మంతు నాయక్ , ఎ ఇ లు చంద్రమౌళి , మీర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కు మెడికల్ కాలేజ్ తెచ్చిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి దే..




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు5(నిజం న్యూస్ ) నర్సంపేట గ్రామీణ ప్రాంతానికి కలలో కూడ ఊహించని విధంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సహకారం మాజీ శాసనసభ్యులు %ు% నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో మెడికల్ కళాశాల ఉత్తర్వులు రావడం, తమ హయాంలో నిర్మాణం పూర్తవడం కళాశాల తరగతులకు అనుమతుల ఉత్తర్వులు రావడంతో బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి,టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర %ు% ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య గార్లు మాట్లాడుతూ- నర్సంపేట నియోజకవర్గంకు మెడికల్ కళాశాల రావడంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి మరువలేనిదని అన్నారు.ఈ మారుమూల ప్రాంతానికి మెడికల్ కళాశాల తీసుకవచ్చి ఈ నర్సంపేట ప్రాంతాన్ని దేశానికి పరిచయం చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి గారి కృషి వెలకట్టలేనిదని ఈ సందర్భంగా అన్నారు.నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కాలేజ్ రావడంతో ఈ ప్రాంత యువతకు నిరుద్యోగ సమస్య తీరి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి అభివృద్ధి ని పరిచయం చేసి విద్య హబ్,వైద్య హబ్ గా మార్చిన పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఖానాపురం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.పేటను అభివృద్ధి కోటా గా మారుస్తుంటే ఇప్పటి ప్రభుత్వం,నాయకులు అభివృద్ధి నిరోదకులుగా తయారయ్యారని మండిపడ్డారు.నర్సంపేట ప్రాంతంలో పెద్ది సుదర్శన్ రెడ్డి అభివృద్ధి ని పరిచయం చేస్తే,ప్రస్తుత కాంగ్రెస్ నేతలు అవినీతిని పరిచయం చేస్తున్నారని మండిపడ్డారు.నర్సంపేట నియోజకవర్గ శాశ్వత అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులతో అనుమతుల ఉత్తర్వులు తీసుకవస్తే,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నేతలు అభివృద్ధిని ఆస్వాదిందలేని దౌర్భాగ్యుల పాలనలో మనం ఉండటం మన ప్రాంత ప్రజల దురదృష్టం.నియోజకవర్గ అభివృద్ధి లో,మెడికల్ కళాశాల ఉద్యోగాల్లో పక్షపాతం చూపి నిర్లక్ష్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి డివిజన్ నాయకులు సదరం వినయ్,బిఆర్ఎస్వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, ఖానపురం మండలం మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి హజార్, బీసీ సెల్ అధ్యక్షులు కోరె సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా,యాదగిరి, రమేష్, ఖానాపురం మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ దాసరి రమేష్, పార్టీ నాయకులు కాస ప్రవీణ్, మౌలానా, వేల్పుల లింగయ్య, పోతరాజు కట్టయ్య, గుగ్గులోత్ అశోక్, బుస అశోక్, పతాపురం రాజకుమార్, కొర్రె రాము, పసునూరి వెంకన్న, కోయగూరి కుమార్, యూత్ నాయకులు గంగాపురం రాజు, గూడ సందీప్, గంగాపురం రమేష్, జలగం బాబు,శ్రీకాంత్, నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి నాయకులు నల్ల రవీందర్, ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న నిర్మల్ ఎమ్మెల్యే యేలేటి మహేశ్వర్ రెడ్డి



వేములవాడ,ఆగస్టు 5,(నిజం చెపుతాం)కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్న నిర్మల్ ఎమ్మెల్యే మరియు బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ యేలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు.స్వామివారిని దర్శించుకునే ముందు కోడెమొక్కు చెల్లించుకున్నారు.ఎమ్మెల్యే దంపతులు స్వామివారి దర్శనం చేసుకొనిన అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేశారు.వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ పర్యవేక్షకులు అలి శంకర్, సంకపల్లి పవన్ ,శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ప్రతాప రామకృష్ణ మరియు రేగుల మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం




తంగళ్లపల్లి, ఆగస్ట్ 5, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల%శీ%, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల గోపాలరావుపల్లె, తాడూరు, మల్లాపూర్, టెక్స్‌టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ, సారంపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం సోమవారరం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల్లో ర్యాలీలు తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు ఈ స్వచ్ఛత, పచ్చధనం కార్యక్రమం జరనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామల్లోని వున్నటు వంటి పరిసరాలు, మోరిలు, వాటర్ ట్యాంక్ లు, వీధులు శు భ్రంగా వుంచుకొని ప్రజలు ఆరోగ్యాలను కాపాడు కోవాలని సూచించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులు, గ్రామస్తులు, విధార్థులు ఆయా గ్రామాల్లో పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్5, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదురుపాక ఫిజికల్ డైరెక్టర్ నర్రా శ్రీనివాసరెడ్డిని నామినేటెడ్ గా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్నుకోవడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబేద్కర్ నగర్ సిరిసిల్లలో తేదీ 05.08.2024 రోజున జిల్లా విద్యాధికారి అధ్యక్షతన జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశంలో నర్ర శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొదురుపాక బోయిన్పల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా డీఈవో మాట్లాడుతూ మండల స్థాయి, జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి ఉమ్మడి జిల్లా స్థాయి పంపే క్రీడాకారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్జిఎఫ్ సెక్రటరీగా ఎన్నికైన నర్ర శ్రీనివాస రెడ్డిని, డీఈఓ రమేష్ కుమార్ ని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం, డివైఎస్ఓ అజ్మీరా రామ్ దాస్, వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల పెద్ద మాదిగగా పేరాల పెద్ద ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక



**- సారకల్ల మాదిగగా మొండితోక రమణయ్య**

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 05:సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామానికి చెందిన పేరాల పెద్ద ఉపేందర్, కుల పెద్ద మాదిగగా మొండితోక రమణయ్య, సారకళ్ళ మాదిగగా కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెద్దల సమక్షంలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉందని కుల కట్టుబాట్లకు అనుగుణంగా పనిచేస్తామని ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు నడవాలని కుల పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.అదేవిధంగా గ్రామ ప్రజలను పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ.... నేటి యువతరంలో కులం అనేది కనుమరుగు కాకుండా మేము చేస్తున్న ఈ చిన్న ప్రయత్నంలో మన గ్రామానికి సంబంధించినటువంటి ఎలాంటి కార్యక్రమాలు జరిగిన దండోరా,దైవ కార్యక్రమాలు దహన సంస్కారాలు ఎలాంటి కార్యక్రమాలు ఉన్న తెలియజేయాలని గతంలో మా కుల పెద్దలను ఆదరించినట్లు మమ్మల్ని కూడా ఆదరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.నరసింహ, బి.వెంకన్న, ఎం.ఏసు, ఎం.బాబు,పి.ముత్తయ్య,బి.నాగేష్,బి.మధు, బి.రాము,ఆర్.పరుశురాములు,పి.ఉపేందర్, మొండితోక ప్రశాంత్,బండ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

